ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 04.10.2025 | సంపుటి :12 సంచిక : 75 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# రక్షణ భూములు బదలాయించండి

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌కు మంత్రి పొన్నం వినతి

- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వండి
- కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆ భూములు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడి
- విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్ర అమోఘం: రాజ్‌నాథ్ సింగ్
- జీటో కనెక్ట్-2025 ఎగ్జిబిషన్ ప్రారంభించిన కేంద్ర రక్షణమంత్రి



**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు. వినతి పత్రాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు. జంట నగరాల్లో ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రక్షణ శాఖ భూములు ఎంతో ఉపయోగపడతాయని, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద వచ్చే దాదాపు రూ.వెయ్యి కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని రక్షణమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ బకాయిలను సకాలంలో విడుదల చేయడం వల్ల రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని పొన్నం వివరించారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్న మంత్రి పొన్నం.. ఈ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించేందుకు అవసరమైన



మిగతా 2లో..




# బ్రహ్మోస్‌ను మించిన ధ్వని

## అత్యాధునిక క్షిపణి తయారీకి డీఆర్‌డీఏ రంగం సిద్ధం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బ్రహ్మోస్‌ను మించి ధ్వని క్షిపణి తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధిస్తున్న భారత్.. మరింతగా అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ తరవాత తమ దృష్టిని పెంచింది. స్వదేశీ అధునాతన ఆయుధాల ఉత్పత్తికి పెద్ద పీట వేస్తోంది. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణి ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ 'ధ్వని' పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దడ పుట్టించిన బ్రహ్మోస్ కంటే ఈ క్షిపణులు భీకరంగా పనిచేస్తాయని అంచనా. అత్యంత వేగంగా ప్రయాణిస్తూ సుదూర లక్ష్యాలను నిమిషాల్లో ఛేదించగల సామర్థ్యం హెచ్‌జీవీల సొంతం. శబ్ద వేగానికి ఐదారు రెట్లు కంటే అధిక వేగంతో ఈ క్షిపణులు ప్రయాణించగలవు.

మిగతా 2లో..

# సమైక్యత కోసమే అలాయ్..బలాయ్..

## అందరం కలసి ఉండాలన్నదే కార్యక్రమం ఉద్దేశం

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందంటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం : వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



**హైదరాబాద్(జనంసాక్షి):** వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాల నేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్న చిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి

మిగతా 2లో..

## సోదరభావం పెంపొందించే వేడుక

### అలయ్ బలయ్‌ను ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక

మిగతా 2లో..

# మోదీ పాలనలో భారత్‌లో ప్రజాస్వామ్యంపై దాడి

## కొలింబియా పర్యటనలో రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నరేంద్ర మోడీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నా యంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియా పర్యటనలో ఉన్న ఆయన ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత్‌లో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిఒక్కరికీ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ వ్యవస్థ ముప్పేటదాడిని ఎదుర్కొంటోందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. ఇంధన వినియోగంలో వచ్చిన మార్పులతో అనేక సామ్రాజ్యాల సృష్టి జరుగుతూవస్తోంది. బ్రిటిష్‌వారు ఆవిరి యంత్రం, బొగ్గుపై నియంత్రణ సాధించారు. తర్వాత వారు సూపర్‌పవర్‌గా మారారు. ఆ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి 1947 లో మేం స్వాతంత్య్రం సాధించుకు న్నాం. పెట్రోల్ వినియోగం పెరిగింది. ఆ క్రమంలో అమెరికన్ల పట్టుపెరిగింది. ప్రపంచం ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్ వైపు మళ్లుతోంది. ఇప్పుడు పోటీ అమెరికా, చైనా మధ్య నెలకొని ఉంది. ఈ విషయంలో చైనానే ముందుంది. చైనాకు భారత్ పొరుగుదేశం. అమెరికాకు మిత్రదేశం. ఈ రెండు దేశాలు పోటీపడుతుంటే మధ్యలో మేం ఉన్నాం. చైనాకంటే భారత్ జనాభా ఎక్కువ. ఆ దేశంలో కేంద్రీకృత వ్యవస్థ ఉంది. ఇండియాలో వికేంద్రీకృత, వైవిధ్య వ్యవస్థ ఉంది. అది సంక్లిష్టంగా ఉంటుంది. చైనాతో పోల్చుకుంటే భారత్‌కున్న సామర్థ్యాలు భిన్నమైనవి.

మిగతా 2లో..

# నిబంధనలు రూపొందించే వరకు బహిరంగ సభలపై ఆంక్షలు



## కరూర్ ఘటనపై సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

- విజయ్ పట్ల అంత ఉదాసీనత ఎందుకు?
- ఇంకా పరిహారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్న

**చెన్నై(జనంసాక్షి):** తొక్కిసలాట ఘటనపై దాఖలైన పలు పిటిషన్లను విచారించిన మద్రాసు హైకోర్టు తమిళనాడులో బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించే వరకు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కేటాయించిన ప్రదేశాలు మినహా జాతీయ రహదారులపై భేటీలకు అనుమతించబోమని తేల్చిచెప్పింది.

తొక్కిసలాట ఘటనపై సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ తొక్కిసలాట ఘటనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరును ఎందుకు చేర్చలేదంటూ దాఖలైన రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తొక్కిసలాట జరిగిన తర్వాత టీవీకే నేతలందరూ ఘటనా స్థలం దగ్గర నుంచి వెళ్లిపోవడాన్ని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ప్రమాదాన్ని పట్టించుకోకుండా పార్టీ నేతలందరూ అక్కడి

మిగతా 2లో..



# స్వగ్రామంలో సీఎంకు ఘన స్వాగతం

కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

**నాగర్ కర్నూల్,అక్టోబర్ 3(జనంసాక్షి):** దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు.

మిగతా 2లో..

## కాంగ్రెస్.. ఓ పెద్ద నాయకుడిని కోల్పోయింది

దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

2లో..

# సీమాంతర ఉగ్రవాదానికి స్వస్తి చెప్పండి

- లేకుంటే మీ దేశాన్ని ప్రపంచపటం నుంచి తుడిచేస్తాం
- పాక్‌కు భారత్ ఆర్మీ చీఫ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి హెచ్చరికలు చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఇకనైనా ఆపకపోతే.. దాయాది భౌగోళిక, చారిత్రక అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వార్నింగ్ ఇచ్చారు. రాజస్థాన్‌లోని అనూప్‌గఢ్‌లోని ఆర్మీ పోస్ట్‌ను సందర్శించిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో మేం కాస్త సహనాన్ని ప్రదర్శించాం. కానీ, ఈసారి అలా జరగదు. పాక్ మళ్లీ రెచ్చగొడితే.. సిందూర్ 2.0 దెబ్బ తినాల్సిందే. భౌగోళిక చరిత్రలో

మిగతా 2లో..

# గాజా యుద్ధం ముగింపు ఒప్పందానికి హమాస్ ఒప్పుకోవాలి

## లేకుంటే నరకం చూపిస్తా • రెండు రోజులు టైమ్ ఇస్తున్నా • ట్రంప్ అల్టిమేటం





**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం హమాస్ గ్రూప్‌నకు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. గాజా యుద్ధం ముగింపు కోసం తాను ప్రతిపాదించిన ఒప్పందానికి ఆదివారంలోపు అంగీకారం తెలపాని సూచించారు. లేకుంటే హమాస్‌కు నరకం చూపిస్తానని తీవ్రంగా హెచ్చరించారు. "చాలా ఏళ్లుగా మధ్యప్రాచ్యంలో క్రూరమైన, హింసాత్మక ముప్పుగా హమాస్ ఉంది. వారు అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో మారణ హోమం సృష్టించారు. శిశువులు, పిల్లలు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు ఇలా ఎవరినీ విడిచిపెట్టకుండా చాలా మందిని చంపారు. మరెంతో మంది జీవితాలను భరించలేనంత దుర్భరంగా మార్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇప్పటికే 25వేలకుపైగా హమాస్ సైనికులు చనిపోయారు. మిగిలిన వారు కూడా ఇజ్రాయెల్ సైన్యం మధ్యలో చిక్కుకున్నారు. వారి జీవితాలు కూడా త్వరలో ఆరిపోయేలా ఉన్నాయి. నేను కేవలం 'గో' అని అంటే చాలు. మీ అంతం ఖాయం. మీరు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, ఎవరెవరు ఉన్నారో మాకు తెలుసు. మీరు కచ్చితంగా వేటాడబడతారు. చంపబడతారు. అమాయక పాలస్తీనియన్లు అందరూ గాజాలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని నేను కోరుతున్నాను.

మిగతా 2లో..

# రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు ప్రమాదకరం

- ఆ ఔషధాన్ని వాడొద్దు
- కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు





**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దగ్గు మందు కారణంగా మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 11 మంది చిన్నారులు మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలోనే దగ్గు మందు వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గుమందు వాడకూడదని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) హెచ్చరికలు జారీ చేసింది. రెండు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు అత్యవసరమైతే పరిమితంగా మాత్రమే దగ్గు మందు వాడాలని సూచించింది. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో కలుషిత దగ్గు మందుల

మిగతా 2లో..

# అమెరికా ఒత్తిళ్లకు భారత్ తలవంచదు

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం సరికాదు

## భారత్ మాకు మంచి మిత్రదేశం: పుతిన్



**మాస్కో(జనంసాక్షి):** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో

మిగతా 2లో..



# కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయింది

### దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్(జనంసాక్షి):**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఏగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## స్వగ్రామంలో సీఎంకు ఘన స్వాగతం

అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిలిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

## రక్షణ భూములు బదలాయించండి

చర్యలు తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందించిన వినతి పత్రంలో పొన్నం అభ్యర్థించారు.కాగా విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో జైన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జి బిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు.మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా హాజరయ్యారు.

**ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో భారత్‌లో ప్రజాస్వామంపై దాడి

మా దేశం అధ్యాత్మిక, సైద్ధాంతిక సంప్రదాయాలను కలిగిఉంది. అవి ఈనాటికీ ఆచరణీయమైనవి. చైనాలాగా భారత్ తన ప్రజలను అణచి వేయదని రాహుల్ వ్యాఖ్యలు చేశారు.భారత్‌లో ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మాది సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ. కానీ ఉత్పత్తి భారీ స్థాయిలో లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో లేదు. చైనా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది.



# సమైక్యత కోసమే అలాయ్.. బలాయ్

కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉప యోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగు ణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లా డుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయ కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయా లకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలిం గనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు.

### సోదరభావం పెంపొందించే వేడుక

*'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.*

## బ్రహ్మోస్‌ను మించిన 'ధ్వని'

డీఆర్‌డీఓ సిద్ధం చేస్తోన్న హెచ్‌జీవీ (ఆతలజీనితి) సుమారు గంటకు 7వేలకుపైగా కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లేలా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 1500 నుంచి 2వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదని అంచనా. వేగంతో పాటు దిశను మార్చుకునే సామర్థ్యం ఉండడంతో శత్రుదేశాల గగనతల రక్షణ వ్యవస్థలకు స్పందించే సమయం కూడా ఇవ్వదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణులకు భిన్నంగా ఈ నూతన గ్లైడ్ వెహికల్ ఉంటుంది. రాకెట్ సాయంతో అత్యంత ఎత్తుకు వెళ్లి.. అక్కడ నుంచి విడిపోయి హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యంవైపు దూసుకెళ్తుంది. శత్రువుల గగనతల నిరోధక వ్యవస్థలకు చిక్కకుండా లక్ష్యాలను ఛేదించే సామర్థ్యమున్న ఈ హెచ్‌జీవీ పరీక్షలను డీఆర్‌డీఓ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, థర్మల్ మేనేజిమెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు, గైడెన్స్ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయి, వైమానిక పరీక్షలు చేసింది. ఈ ఏడాది చివరి నాటికి 'ధ్వని' పూర్తి స్థాయి పరీక్షలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## సీమాంతర ఉగ్రవాదానికి స్వస్తి చెప్పండి

ఉండాలనుకుంటారా? లేదా? అనేది ఆ దేశం ఆలోచించుకోవాలి. ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త" అని ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. భారత్‌కు పశ్చిమాన ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలో దాయాది సైన్యం చురుగ్గా కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తమై పాక్‌ను హెచ్చరిస్తోంది. నిన్న కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పొరుగు దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పాక్ వక్రబుద్ధి చూపిస్తే.. చరిత్ర, భౌగోళిక పరిస్థితులు మారిపోవచ్చని అన్నారు.

## గాజా యుద్ధం ముగింపు ఒప్పందానికి హమాస్ ఒప్పుకోవాలి



– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

అయితేన నేను హమాస్ కోసం ఒక చివరి అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నాను. మధ్యప్రాచ్యంలోని చాలా శక్తివంతమైన దేశాలు, ధనిక దేశాలు గాజా యుద్ధం ముగింపు కోసం నేను ప్రతిపాదించిన ఒప్పందానికి అంగీకరించాయి. కనుక హమాస్ కూడా దీనికి అంగీక రించాలి. దీని వల్ల మిగిలిన హమాస్ యోధులైనా కనీ సం బతుకుతారు. ప్రతిపాదిత ఒప్పందంలోని వివరాలు ప్రపంచం మొత్తానికి తెలుసు. దీనికి అంగీకరిస్తే మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొంటుంది. హింస, రక్తపా తం ఆగుతుంది. అంతేకాదు చనిపోయినవారి మృతదే హాలతో పాటు, బందీలు అందరూ విడుదల అవుతారు. అందుకే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు హమాస్‌కు సమయం ఇస్తున్నా. ఈ గడువులోగా హమాస్ ఒప్పందానికి అంగీకరించాలి. ఒక వేళ పొరపాటున ఈ ఒప్పందం కుదరకపోతే, ఇంతకు ముందు ఎవరూ కనీవిని చూడని విధంగా, హమాస్?కు నరకం చూపిస్తా. ధన్యవాదాలు!" అని ట్రంప్ హెచ్చరించాడు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్, హమాస్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొద్ది రోజుల క్రితం కీలక నిర్ణయం తీసుకున్నారు. 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించారు. అందుకు ఇజ్రాయెల్ కూడా ఓకే చెప్పింది. సోమవారం వాషింగ్టన్?లోని శ్వేతసౌధంలో భేటీ అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ విషయాన్ని వెల్లడించారు. దీనిని భారత్ సహా పలు ముస్లిం దేశాలు, చాలా పాశ్చాత్య దేశాలు కూడా స్వాగతించాయి. మరి హమాస్? ఏం చేస్తుందో చూడాలి.

**నోబెల్ కోసమేనా?**

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైనప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతున్నారు. అయితే ట్రంప్ నోబెల్ కోసం పరితపించడంపై ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సెటైర్లు కూడా వేశారు. నోబెల్ శాంతి బహుమతి కావాలంటే ముందు ఇజ్రాయెల్‌ను కట్టడి చేయాలన్నారు. గాజా యుద్ధాన్ని ఆపితేనే నోబెల్ సాధ్యమని తేల్చి చెప్పారు.

## పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు

- యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్
- విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్సిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చ్ నిధులు, విదేశీ స్కాలర్లకు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్, ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు.అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే.విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి.



## నిబంధనలు రూపొందించే వరకు బహిరంగ సభలపై ఆంక్షలు

నుంచి వెళ్లిపోవడం, వాళ్ల ఆలోచనా ధోరణిని తెలియజేస్తోందని కఠినంగా వ్యాఖ్యానించింది.

**విజయ్ పట్ల అంత ఉదాసీనత ఎందుకు?**

కరూర్? తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది. 'కరూర్‌లో ఏం జరిగిందో ప్రపంచమంతా చూసింది. ఎక్కువ సంఖ్యలో వచ్చే ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత లేదా?' అని హైకోర్టు కార్యక్రమ నిర్వాహకులను, పోలీసులను ప్రశ్నించింది. ఇంత దారుణం జరిగిన తర్వాత కూడా మేం కళ్లు మూసుకుని ఉండలేమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మరోవైపు టీవీకే నాయకులు బుస్సీ ఆనంద్, సీటీఆర్ నిర్మల్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆదేశాలను రిజర్వ్ చేసినట్లు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ తెలిపారు.

**సీబీఐ దర్యాప్తునకు నో**

మరోవైపు తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభ దశలోనే ఉందని గుర్తుచేసింది. ఇప్పుడే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని హితవు పలికింది. విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు మద్రాస్ హైకోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. ప్రజల ప్రాణాల రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు వెల్లడించింది.

**ఇంకా పరిహారం ఎందుకు ఇవ్వలేదు?**

తొక్కిసలాటపై ఇటీవల విజయ్ ఓ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో తనను ఏదైనా చేయండి కానీ, ప్రజల జోలికి వెళ్లొద్దంటూ సీఎం స్టాలిన్?ను లక్ష్యంగా చేసుకుని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార డీఎంకే పార్టీ చాలా తీవ్రంగా స్పందించింది. సినిమాల్లోగానే నిజ జీవితంలో కూడా విజయ్ నటన పూర్తిగా విఫలమైందని తమ పార్టీకి చెందిన వార్తా పత్రిక సంపాదకీయంలో విమర్శలు గుప్పించింది. బాధిత కుటుంబాలకు తమ డీఎంకే ప్రభుత్వం ఇప్పటికే పరిహారం చెల్లించిందని, కానీ నటుడు విజయ్ ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు ఇవ్వకపోవడాన్ని తప్పుపట్టింది. తనను అరెస్టు చేయాలంటూ సవాలు విసురుతూ, 41 మంది అమాయక ప్రజలు మరణించిన అంశాన్ని దారి మళ్లించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారని డీఎంకే ఆరోపించింది. తొలుత డిసెంబరు 13న షెడ్యూల్ చేసిన పర్యటనను ముందుకు జరపడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తంచేసింది.

## అమెరికా ఒత్తిళ్లకు భారత్ తలవంచదు

తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

**భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..**

మాస్కో: భారత్‌కు మరింత చేరువవుతోన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇండియాపై మరోసారి తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమంటూ ప్రశంసలు కురిపించారు. వీటికి రష్యాలో చాలా పాపులారిటీ ఉందని పేర్కొన్నారు. సోచిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పుతిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'మాకు భారతీయ చిత్రాలంటే చాలా ప్రేమ. అందుకే ఇండియన్ సినిమాలను రాత్రింబవళ్లు ప్రసారం చేసేందుకు ప్రత్యేకంగా ఓ టెలివిజన్ ఛానల్‌ను నిర్వహిస్తున్నాం. భారత్ వెలుపల ఇలా నిరంతర ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానే" అని పుతిన్ తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక.. సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉందని పేర్కొన్నారు. చాలామంది భారతీయ విద్యార్థులు రష్యాలో చదువుతున్నట్లు గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి, ముఖ్యంగా సినిమాలపై రష్యన్లు విపరీతమైన ఆసక్తి కనబరుస్తారని అన్నారు.సోవియెట్ కాలం నుంచే రష్యాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ స్టార్ల పేర్లు ఇప్పటికీ ప్రతి రష్యన్ ఇంట్లో వినిపిస్తాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో పాశ్చాత్య సినిమాలు రాకుండా మాస్కో నిషేధం విధించింది. దీంతో బాలీవుడ్ చిత్రాలకు ఆదరణ పెరిగింది. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన 'డిస్కో డ్యాన్సర్' మూవీ సోవియట్ యూనియన్‌లో ప్రభంజనం సృష్టించింది. ఈ చిత్రాన్ని చూసేందుకు జనాలు బారులు తీరారు. ఆ సమయంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన ఇండియన్ చిత్రంగా నిలిచింది. ఇక, ఈ మూవీలోని 'జిమ్మీ జిమ్మీ ఆజా ఆజా' అనే పాట రష్యాలో మార్మోగిపోయింది.కాగా.. భారతీయ సినిమాలపై పుతిన్ తన ప్రేమను వ్యక్తపర్చడం ఇదే తొలిసారి కాదు. గతేడాది బ్రిక్స్ సదస్సు సమయంలోనూ దీనిపై ఆయన స్పందించారు. ఇండియన్ మూవీస్‌ను ప్రచారం చేసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటుచేస్తామన్నారు.

# రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు ప్రమాదకరం

కారణంగా వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. కిడ్నీ వైఫల్యం కారణంగా కేవలం పక్షం రోజుల్లోనే తొమ్మిది మంది పిల్లలు మరణించడం దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ మరణాలకు దగ్గుమందే కారణమని తేలింది.ఆ చిన్నారులు వినియోగించిన రెండు రకాల దగ్గు సిరప్‌లు విషపూరితమైనట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో అధికార యంత్రాంగం వాటిని నిషేధించింది. జిల్లాలోని పరాసియా, న్యూటన్ చిక్లి, సమీప గ్రామాలకు చెందిన ఐదేళ్ల లోపు పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు బారిన పడ్డారు. స్థానిక డాక్టర్లు జ్వరం మందులతోపాటు దగ్గు సిరప్‌లు రాశారు. వాటిని వాడిన పిల్లలు కొద్దిగా కోలుకున్నారు. ఆ తర్వాత వారిలో కిడ్నీ సమస్యలు తలెత్తాయి. మెరుగైన చికిత్స కోసం కొందరు పిల్లలను మహారాష్ట్రలోని నాగ్‌పూర్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ముగ్గురు చిన్నారులు మరణించారు. సెప్టెంబర్ 7 నుంచి 20 వరకు 15 రోజుల్లో మూత్రపిండాల ఇన్ఫెక్షన్ కారణంగా ఆరుగురు పిల్లలు చనిపోయారు. ఇప్పుడు ఆ సంఖ్య తొమ్మిదికి పెరిగింది.కిడ్నీ బయాప్సీలో షాకింగ్ విషయం బయటపడింది. ఔషధ విష ప్రయోగానికి సంబంధించిన విషపూరిత రసాయనం డైథిలిన్ గ్లైకాల్ కారణంగా చిన్నారుల కిడ్నీలు పాడైనట్లు నిర్ధారణ అయ్యింది. మరోవైపు బాధిత చిన్నారులు ఎక్కువగా కోల్డ్‌రిఫ్, నెక్స్ట్రో-డీఎస్ దగ్గు సిరప్‌లు వినియోగించినట్లు అధికారుల దర్యాప్తులో తెలిసింది. దీంతో చింద్వారా కలెక్టర్ శీలేంద్ర సింగ్ అప్రమత్తమయ్యారు. ఆ రెండు రకాల దగ్గు సిరప్‌ల అమ్మకాలను జిల్లా అంతటా నిషేధించారు. డాక్టర్లు, మందుల షాపులతో పాటు ప్రజలను అలెర్ట్ చేశారు. ప్రభావిత గ్రామాల నీటి నమూనాలలో ఎలాంటి ఇన్ఫెక్షన్ కనిపించలేదని కలెక్టర్ తెలిపారు. చిన్నారుల మూత్రపిండాల వైఫల్యానికి కలుషిత ఔషధం కారణమన్నది బయాప్సీ నివేదిక బలంగా సూచిందని వెల్లడించారు.

**ఆ దగ్గుమందులో కలుషిత ఆనవాళ్లు లేవు: ఔషధ నియంత్రణ సంస్థ**

పెద్దలకు వాడే దగ్గు సిరప్‌ను ఇవ్వడంతో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో 11మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటి వరకు తాము నిర్వహించిన పరీక్షల్లో పిల్లలకు ఇచ్చిన దగ్గుమందులో ఎటువంటి కలుషిత ఆనవాళ్లు లేవని ఔషధ నియంత్రణ సంస్థకు చెందిన అధికారిక వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జనరిక్ దగ్గు సిరప్‌ను సరఫరా చేస్తారని.. దానిపై తాము తాజాగా పరీక్షలు నిర్వహించామని తెలిపాయి. పెద్దలకు వాడే దగ్గు సిరప్‌తో 11మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడంతో ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సిరప్‌ను జైపూర్‌కు చెందిన ఔషధ సంస్థ తయారు చేస్తోంది. గత రెండేళ్లుగా ఈ సిరప్‌నకు చేసిన నాణ్యతా పరీక్షల్లో 40 నమూనాలు విఫలమయినట్లు గుర్తించిన అధికారులు తాత్కాలికంగా నిషేధం విధించారు. ఇప్పటి వరకు సదరు ఔషధ సంస్థ 660 బాటిళ్లను తయారు చేయగా 594 బాటిళ్లను వివిధ దుకాణాలకు సరఫరా చేసినట్లు తెలుస్తోంది. సంస్థలో ఉన్న 66బాటిల్ శాంపుల్స్‌ను అధికారులు పరీక్షిస్తున్నారు. ఈ సిరప్ బాటిళ్లను అమ్మకూడదని దుకాణదారులకు సూచించారు. కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలు ఈ సిరప్ తీసుకోవడం వల్ల మరింత ప్రభావం పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఈ సిరప్ సురక్షితమని నిరూపించడానికి దానిని తీసుకున్న భరత్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఒక వైద్యుడు కూడా అనారోగ్యానికి గురయినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అతడికి చికిత్స అందిస్తున్నామన్నారు.



# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు

**ఖమ్మం (జనం సాక్షి) :** ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ విజయాన్ని చేకూర్చే విజయదశమి పర్వదినాని పురస్కారించుకొని జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపి(ఏఆర్) కుమారస్వామి, ఎస్బీ ఏసీపీ మహేష్, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు,నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డి
- ఎంజీబీఎస్, జేబీఎస్ సందర్శన



**హైదరాబాద్ (జనంసాక్షి) :** టీజీఎస్ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి శుక్రవారం హైదరాబాద్ లో ప్రధాన బస్ స్టేషన్లు ఎంజీబీఎస్, జేబీఎస్ లను పరిశీలించారు. ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. శుభ్రత, తాగునీటి సౌకర్యం, కుర్చీలు, మరుగుదొడ్లు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను ప్రత్యేకంగా సమీక్షించి, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే ఆయా బస్ స్టేషన్ల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ స్టేషన్లను పరిశీలించారు. లాగిస్టిక్స్ కౌంటర్లను సందర్శించారు. అనంతరం నాగి రెడ్డి గారు స్వయంగా కొన్ని బస్సుల్లో ఎక్కి వాటి శుభ్రత, సీటింగ్ సౌకర్యాలు, సాంకేతిక పరిస్థితులను సమీక్షించారు. ప్రయాణికులతో ముచ్చటించారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు సౌకర్యాల కల్పన విషయంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికుల సౌకర్యాలను మరింత విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఈడీలు ముని శేఖర్, వెంకన్న, ఖుస్రోషా ఖాన్, సిటీఎం కమర్షియల్ శ్రీధర్, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## పెదనాన్న లైంగిక వేధింపులు..

### యువతి ఆత్మహత్య

**మేడ్చల్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో పెద్దనాన్న లైంగికంగా వేధించడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. కొంపల్లిలోని పోచమ్మగడ్డలో ఓ విద్యార్థిని ఇంటర్ సెకండియర్ చదువుతోంది. సొంత పెద్దనాన్న నుంచి లైంగిక వేధింపులు ఎక్కువ కావడంతో ఆ యువతి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారేపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌కు రాజీనామా

**ఖమ్మం, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి(కారేపల్లి)మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అదెర్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. మండల కేంద్రంలోని నివాసంలో శు క్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు, ఆధిపత్య పోరు,స్థానిక నాయకత్వ సమన్వయ లోపం కారణమన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం లేకపోవడం,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరులలో తాను ఒకదానినని కాబట్టి తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ ఐన కారేపల్లి సర్పంచ్ గా పంచాయతీ అభివృద్ధికి నా వంతు కృషి చేశానన్నారు. ముఖ్యంగా మండల కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాల వల్లే తాను పార్టీ మారుతున్నట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ పార్టీలో చేరేది మరి కొద్ది రోజుల్లో చెప్తానని వెల్లడించారు.

# సిద్దిపేట మట్టిలోనే సేవాగుణం

### అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజలో హరీష్ రావు



**సిద్దిపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** సిద్దిపేట అంటే సేవకు పెట్టింది పేరని, సిద్దిపేట నుంచి ప్రారంభమైన అన్నదానం ఎల్లలు దాటి అమర్‌నాథ్ అయోధ్య వరకు సాగుతుందంటే సిద్దిపేట మట్టి మహిమ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డు అయ్యప్ప దేవాలయ సమీపంలో నిర్మించ తలపెట్టిన అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ అమర్ నాథ్ సేవా సమితి సర్వజన హితం అని, సిద్దిపేటలో ఆరంభించిన ఈ కార్యక్రమం ఎల్లలు దాటి విశ్వ వ్యాప్తమైందన్నారు. అమర్ నాథ్ సేవా సమితి స్ఫూర్తితో కేదార్ నాథ్, అయోధ్య వరకు సిద్దిపేట అన్నం భక్తులకు అందుతుందడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేట అంటే సేవకు సామాజిక, ధార్మిక ఆధ్యాత్మికతకు నిలయంగా మారిందన్నారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## సిఎం బందోబస్తుకు వెళుతుండగా డిఎస్పీకి ప్రమాదం



**జడ్చర్ల, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బందోబస్తుకు వెళ్తుండగా మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో డీఎస్పీ స్వల్ప గాయాలతో బయటపడగా.. ఆయన డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. జడ్చర్ల మండలం గంగాపూర్ సమీపంలో డీఎస్పీ వాహనాన్ని లారీ ఢీకొట్టింది. దీంతో, పోలీస్ వాహనంలో ప్రయాణిస్తున్న డీఎస్పీ, డ్రైవర్ గాయపడ్డారు. ఈ ఘటనలో పోలీసు వాహనం ధ్వంసమైంది. జడ్జర్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీఎస్పీని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శించారు. తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

## ఏడుపాయలలో తగ్గని మంజీరా ఉధృతి

**మెదక్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా ఏడుపాయలలో మంజీరా నది ఉధృతి కొనసాగుతోంది. దీంతో వన దుర్గామాత ఆలయాన్ని ఆనుకుని భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట నుంచి 1.09లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దసరా సందర్భంగా భక్తులు రాకుండా కట్టడి చేశారు. నది పరివాహకం నుంచే భక్తులు దండాలు పెట్టుకుని వెళ్లారు.



# ఆర్‌ఆర్‌ఆర్ అలైన్మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

- 2013 చట్టం ప్రకారం పేద రైతులకు న్యాయం చేయాలి.
- 'ఆరు'న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 'హెచ్ఎండీఏ ముందు నిర్వాసితుల ధర్నా
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్మెంట్ మార్పు, ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు, ఆరోపణలతో పాటు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలనీ, 2013 చట్టం ప్రకారం పేద రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ నెల 6న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హైదరాబాదులో హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వాసితులతో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు, నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అలాంటి పరిస్థితి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొత్తం 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో 100 మీటర్ల వెడల్పుతో ఆ రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు.. దీనికోసం భూములు తీసుకుంటామనీ, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి అలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని చెప్పారు. ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా లేకుండా ఎకరం, రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. 2013 చట్టం ప్రకారం గ్రామ సభల ద్వారా రైతుల ఆమోదం తీసుకోవాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు తగిన విధంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 'ఆ భూములను నమ్ముకునే బ్రతుకుతున్నామనీ, మరో అవకాశం లేదనీ' రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్ రోడ్డు అలైన్మెంటును ఎందుకు మార్చుతున్నారో స్పష్టతనివ్వాలనీ, కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్నరైతుల జీవితాలను దెబ్బతీసేవైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈనెల 6న జరగనున్న హైదరాబాదులో జరగనున్న ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## దసరా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆర్య వైశ్య సంఘం అంబర్ పేట ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా అలయ్ బలయ్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అలయ్ బలయ్ కార్యక్రమం నీ నిర్వహించిన ఆర్య వైశ్య సోదరులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. అందరూ కలిసి మెలసి ఒకే వేదికగా కలవడం వల్ల ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ రామచంద్రం గుప్త, అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి జైన శ్రీనివాస్ గుప్త, కోశాధికారి వాసు గుప్త, సహాయ కార్యదర్శి వెంకటేష్ గుప్త, ప్రకాష్ గుప్త, సాంభు పాండు గుప్త, సత్యనారాయణ గుప్త దారం వెంకటేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# గూడూరును నియోజకవర్గంగా ప్రకటించాలి

### హుస్సేన్ నాయక్‌కు గూడూరు నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్ వినతి



**గూడూరు, అక్టోబర్03(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం,మహబూబాద్ జిల్లాలోని,గూడూరు మండలంను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనీ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గూడూరు నియోజకవర్గం సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారితో మాట్లాడుతూ ఈసందర్భంగా ఇక్కడున్నటువంటి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచే విధంగా ... కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరుతూ గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా,గూడూరును తాలూకాగా,సమితిగా ఏర్పాటుచేసి,ప్రభుత్వ కార్యకలాపాలు గూడూరు కేంద్రంగానే పరిపాలించడం జరిగిందని,ప్రస్తుతం కూడా గూడూరు కేంద్రంలో సబ్ డివిజన్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీస్,సర్కిల్ పోలీస్ స్టేషన్,సర్కిల్ ఎక్సైజ్ స్టేషన్, మరియు విద్య సంస్థలు కూడా ఇదే కేంద్రంగా ఉన్నాయని,దానిని దృష్టిలో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీలు,కుల సంఘాలు అధ్యక్షులు, సంపన్న వర్గాలు కలిసి అన్ని రకాలుగా హక్కులు కలిగినటువంటి గూడూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేసి,ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వ పెద్దలకు గూడూరు నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యుల కత్తి స్వామి,వేణుమాధవ్ రెడ్డి,నూకల సురేందర్, రూపురెడ్డి వెంక రెడ్డి,నూకల ఉపేందర్, జలగం సంపత్ రావు,వల్లెపు శ్రీనివాస్, చిదురు వెంకన్న, చీర బిక్షపతి,సోము నాయక్,రాంబాబు,చేల్పూరి వెంకన్న,ధర్మనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**సారంగాపూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** రాష్ట్ర అటవీ, దేవాదాయ, న్యాయ శాఖ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం అడెల్లి పోచమ్మ ఆలయంలో మొక్కు తీర్చుకున్నారు. బెల్లంతో తులాభారం పంతులు శ్రీనివాస శర్మ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సతీమణి మొక్కు మేరకు దసరా పండుగ సందర్భంగా అడెల్లి పోచమ్మ అమ్మవారి సన్నిధిలో తులాభారం చేయాలని మొక్కుకోవడం వల్ల రావలసి వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్, బోత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, దేవాలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, మాజీ అడెల్లి చైర్మన్ ఐటీ చందు, డిసిసిబి డైరెక్టర్ ఐరా నారాయణరెడ్డి, పారిశ్రామికవేత్త అల్లుళ్ళ మురళీధర్ రెడ్డి, అడెల్లి మాజీ సర్పంచ్ సుచరిత రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లాలో ఘనంగా దసరా వేడుకలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయంలో భాగంగా నిర్వహించుకునే దసరా పండుగను జిల్లా ప్రజలు కన్నుల పండువగా జరుపుకున్నారు. ఉదయం దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి ప్రజలందరూ ఒక చోటకు చేరుకొని అక్కడి నుంచి జమ్మి ఆకు కోసం చెట్టు వద్దకు వెళ్లి వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.


దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉదయం పూజలు నిర్వహించిన తర్వాత వాహనాలను పురోహితుల చేత ప్రత్యేక పూజలు చేయించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం జబర్దస్త్ టీం నేతృత్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. కళాకారుల ఆట, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాలను తిలకించారు. అనంతరం రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మ, దసరా, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సెలవులు రావడంతో పట్టణంలో ఉన్న వారు గ్రామాల్లోకి రావడంతో పల్లెలన్నీ జనాలతో కళకళలాడాయి.

## ఆదర్శ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** 53వ డివిజన్ ఆదర్శ కాలనీలో గురువారం నాడు విజయదశమి సందర్భంగా కాలని కమిటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి అధ్యక్షతన ఆదర్శ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఆదర్శ కాలనీకి చెందిన ముగ్గురు విద్యార్థినిలు లడే దీక్ష, భోగం శ్రీవర్షిని, మడూరి భువనకృతి లు ఈ సంవత్సరం నీట్ ఎంట్రన్స్ లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబిబిఎస్ లో ప్రవేశం పొందిన సందర్భంగా వారిని ఆదర్శ ప్రతిభ అవార్డు, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కె నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని విద్యార్థులు వైద్యరంగంలోకి రావడం అభినందనయం, వైద్య విద్యలో ఉన్నత శిఖరాలకు చేరుకొని సమాజానికి సేవలందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ ప్రస్తుత కార్పొరేట్ వైద్యరంగ పరిస్థితులలో ఇంటికో డాక్టర్ ఉండాల్సిన పరిస్థితి ఉంది కావున తల్లిదండ్రులు తమ పిల్లలు తొందరగా సెటిల్ అవుతారని ఇంజనీరింగ్ విద్య వైపు ప్రోత్సహించకుండా, వైద్య విద్య వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం కాజీపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందిన వైనాల చంద్రమౌళిని కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామ్ రెడ్డి,కుమారస్వామి,చంద్రమౌళి, సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీను,రమేష్, హరిత, సుమలత, ప్రమీల, శాంత, కవిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఉల్లంఘనకు సుప్రీంకోర్టు తాన తందానా!




**ఈ చట్టం వక్ఫ్ దానం చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం ను పాటించాలనే నియమం పెట్టింది. వక్ఫ్ గా వినియోగంలో ఉన్నందువల్ల వక్ఫ్ గా గుర్తించాలనే సూత్రాన్ని రద్దు చేసింది. వక్ఫ్ ఆస్తుల సర్వేను, నిర్ధారణ అధికారాలను జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వాధికారులకు ఇచ్చింది. వక్ఫ్ ఆస్తిగా గుర్తించాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ అయి ఉండాలంది. వక్ఫ్ బోర్డుల్లో, వక్ఫ్ కౌన్సిల్ లో ముస్లిమేతరులను చేర్చి, ముస్లింలను మైనారిటీగా మార్చింది. ఈ మార్పులలో అధికభాగం రాజ్యాంగ వ్యతిరేకమైనవి.**

సంఘ్ పరివార్ పాలన రాజ్యాంగ వ్యవస్థలను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేస్తున్నదని పదకొండు సంవత్సరాలుగా వస్తున్న విమర్శలకు ప్రతి రోజూ ఒక కొత్త నిదర్శనం దొరుకుతున్నది. మిగిలిన వ్యవస్థలన్నీ ఎట్లా ఉన్నా, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించి, వివరించి, పరిరక్షించే బాధ్యత ఉన్న సుప్రీంకోర్టు కూడా రాజ్యాంగ ఉల్లంఘనలను చూసీ చూడనట్టు పోనిస్తున్నదంటే ఈ దేశం, సమాజం ఒక రాజ్యాంగబద్ధ, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా కొనసాగుతున్నదా, నిరంకుశ రాచరికత్వంలోకి దిగజారుతున్నదా అని అనుమానం వస్తుంది. వక్ఫ్ సవరణల చట్టం 2025 మీద ప్రవర్తించిన తీరు, సెప్టెంబర్ 15న అది ఇచ్చిన మధ్యంతర తీర్పు సుప్రీంకోర్టు రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను వదిలేయదలచుకున్నదని స్పష్టం చేస్తున్నాయి.

ఇంతకీ ఈ వక్ఫ్ చట్టం ఏమిటి, అందులో సంఘ్ పరివార్ ప్రభుత్వం ఏ మార్పులు చేయదలచింది, ఆ మార్పులు ఎట్లా రాజ్యాంగ వ్యతిరేకమైనవి, అయినా సుప్రీంకోర్టు వాటిని కొట్టివేయకుండా ఎలా కాపాడింది అనే అంశాలు ఈ దేశ పౌరులందరూ తెలుసుకోవలసిన, ఆలోచించవలసిన విషయాలు. ఈ విషయాలు ఏదో ఒక మతానికి అనుకూలమైనవో, ప్రతికూలమైనవో కాదు, భారతదేశంలో రాజ్యాంగబద్ధ పాలన ఉందా లేదా, ఆధిపత్య మతం ఇతర మతాల హక్కులను అణగదొక్కుతుంటే రాజ్యాంగ వ్యవస్థల బాధ్యత ఏమిటి అనే మౌలిక ప్రశ్నలకు సంబంధించినవి.

వక్ఫ్ ఆస్తులు అంటే ఏమిటో చదువుకున్న వారిలో కూడా చాలా మందికి తెలియదు. సంఘ్ పరివార్ ఎన్నో దశాబ్దాలుగా వక్ఫ్ మీద సాగిస్తున్న దుష్ప్రచారమే చలామణీలో ఉంది. ముస్లిం సముదాయం నుంచి గాని, వాస్తవాలు చెప్పాలనుకునే స్వతంత్ర వ్యక్తుల, సంస్థల నుంచి గాని ఆ దుష్ప్రచారానికి సరైన జవాబు రాలేదు. ఈ స్థితిలో అధికారానికి వచ్చిన సంఘ్ పరివార్ తన ఎజెండాను పూర్తి చేయడానికి వక్ఫ్ కు సంబంధించి ఒక కొత్త చట్టాన్ని ముందుకు తెచ్చింది. ముస్లింలు భారతదేశంలో ఉండదలచుకుంటే ఏ హక్కులూ లేకుండా, రెండో తరగతి పౌరుల్లా మాత్రమే ఉండాలని తమ సిద్ధాంతకర్తలు సావర్కర్, గోల్వాల్కర్ చెప్పిన విషపు మాటలను అక్షరాలా నమ్మే నరేంద్ర మోడీ, అమిత్ షాల అధికారంలో వాటిని చట్టబద్ధం చేయదలిచారు. ముస్లింల సాముదాయక స్థిర, చరాస్తుల మీద వారి అధికారాన్ని చట్టబద్ధంగా తగ్గిస్తే, ఆ ఆస్తులను మొదట ప్రభుత్వ ఆస్తులుగా మార్చి తర్వాత అధికారంలో ఉన్న హిందుత్వ శక్తులకు చేరిస్తే ముస్లింల మీద ప్రతీకారం తీర్చుకున్నట్టు అవుతుందని ఆలోచించారు.

వక్ఫ్ అంటే ఎవరైనా ఒక వ్యక్తి ముస్లిం చట్టాల ప్రకారం ధార్మిక, మత, ఇతర అవసరాల కోసం దానం చేసి శాశ్వతంగా అంకితం చేసిన స్థిరాస్తి లేదా చరాస్తి. వందల సంవత్సరాలుగా ఎందరో వ్యక్తులు, కుటుంబాలు, ధర్మదాతలు, రాజులు అలా తమ ఆస్తులను వక్ఫ్ గా ప్రకటించారు. వక్ఫ్ ఆస్తులలో వ్యవసాయ భూములు, తోటలు, భవనాలు, అషూర్ ఖానాలు, దర్గాలు, ఈద్గాలు, ఖననస్థలాలు, ఇమాంబారాలు, ఖంకాలు, మదరసాలు, మసీదులు, ముసాఫిర్ ఖానాలు వంటి అనేక రకాల స్థలాలున్నాయి.

దేశంలో ప్రస్తుతం అటువంటి మొత్తం వక్ఫ్ ఆస్తులు 8,72,802 ఉండగా, వాటి కింద 38 లక్షల ఎకరాల భూమి ఉందని అంచనా. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కింద ఒక లక్షా నలభై మూడు వేల ఎకరాలతో 45,682 ఆస్తులు ఉన్నాయి. అయితే ఈ భూములలో అన్యాక్రాంతమైనవీ, కబ్జాలకు గురైనవీ, వివాదాలలో ఉన్నవీ, సరైన సమాచారం లేనివీ చాలా ఉన్నాయి. ఇలా వక్ఫ్ దానాలు శతాబ్దాలుగా జరుగుతున్నాయి గనుక, దానపత్రాలు సక్రమంగా దొరకకపోవడమో, మార్పులు చేర్పులకు గురి కావడమో జరిగింది గనుక సహజంగానే ఈ భూములు, భవనాలు, ఆస్తులు వివాదాలకు నిలయంగా ఉన్నాయి. ఈ ఆస్తులను నిర్వహించడానికి మత సంస్థలు, ముస్లిం సముదాయం నియమించిన వ్యక్తులు, సంస్థలు కూడా కొన్ని సందర్భాలలో అక్రమాలకు పాల్పడ్డాయి.

వక్ఫ్ భూముల యాజమాన్యం, నిర్వహణ ఇలా వివాదాస్పదం కావడం వల్ల వలస పాలన కాలం నుంచీ కూడా ఈ ఆస్తులను చట్టబద్ధంగా, నిర్దిష్టంగా, నిర్దుష్టంగా నిర్వహించడం కోసం అనేక చట్టాలు వచ్చాయి. ముసల్మాన్ వక్ఫ్ వాలిడేటింగ్ చట్టం 1913, ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923, ముసల్మాన్ వక్ఫ్ వాలిడేటింగ్ చట్టం 1930 వంటి చట్టాలు వలసపాలన కాలంలో రాగా, వక్ఫ్ చట్టం 1954 ఆ తర్వాతి కాలంలో వచ్చింది. ఆయా సమయాలలో తలెత్తిన అవసరాలను బట్టి ఆ చట్టానికి 1959, 1964, 1969, 1984లలో సవరణలు చేసి, చివరికి 1995లో ఒక సమగ్రమైన వక్ఫ్ చట్టం తయారు చేశారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ కోసం దేశవ్యాప్తంగా వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్రాలలో వక్ఫ్ బోర్డులు, వివాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యూనళ్లు ఏర్పాటయ్యాయి.

అయినప్పటికీ వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో లోపాలుంటే తప్పనిసరిగా పాత వక్ఫ్ చట్టానికి సవరణలు తేవచ్చు, దాన్ని మరింత పకడ్బందీగా మార్చవచ్చు. కాని సంఘ్ పరివార్ ప్రభుత్వం దురుద్దేశపూరితంగా పాత 1995 వక్ఫ్ చట్టాన్ని మార్చివేయడానికి 2024 ఆగస్ట్ 8న యునిఫైడ్ వక్ఫ్ మేనేజిమెంట్, ఎంపవర్ మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్మెంట్ ఆక్ట్ అనే బిల్లును లోకసభలో ప్రవేశపెట్టింది. ఆడంబరమైన అబద్ధాలతో తయారైన ఈ శీర్షికలో పదాల మొదటి అక్షరాలతో ఉమీద్ ఆక్ట్ అని దాన్ని పిలిచారు. ఉమీద్ అంటే ఉర్దూలో ఆశ. నిజానికి ఏ మతస్తుల ధార్మిక ఆస్తుల పరిరక్షణ కోసం అని చెప్పి ఈ బిల్లు ప్రవేశపెట్టారో ఆ మతస్తులకు ఆశను ఇవ్వడం ఈ బిల్లు ఉద్దేశం కాదు. ఆ మతాన్ని నిత్యం వ్యతిరేకిస్తూ, ద్వేషిస్తూ, ఆ మతస్తుల మీద దాడులు చేస్తూ, ఆ మతస్తులను రెండో స్థాయి పౌరులుగా చూడాలని భావించే మతాధిపత్యానికి, మత దురహంకారానికి ఆశ ఇవ్వడమే ఈ కొత్త బిల్లు లక్ష్యం. ఆ బిల్లు అప్పటికి వెనక్కి పోయినప్పటికీ 2025 ఏప్రిల్ 4న పార్లమెంటు ఆమోదం పొంది, మర్నాడు రాష్ట్రపతి సంతకంతో చట్టం అయింది.

ఈ చట్టం వక్ఫ్ దానం చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం ను పాటించాలనే నియమం పెట్టింది. వక్ఫ్ గా వినియోగంలో ఉన్నందువల్ల వక్ఫ్ గా గుర్తించాలనే సూత్రాన్ని రద్దు చేసింది. వక్ఫ్ ఆస్తుల సర్వేను, నిర్ధారణ అధికారాలను జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వాధికారులకు ఇచ్చింది. వక్ఫ్ ఆస్తిగా గుర్తించాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ అయి ఉండాలంది. వక్ఫ్ బోర్డుల్లో, వక్ఫ్ కౌన్సిల్ లో ముస్లిమేతరులను చేర్చి, ముస్లింలను మైనారిటీగా మార్చింది. ఈ మార్పులలో అధికభాగం రాజ్యాంగ వ్యతిరేకమైనవి.

వక్ఫ్ ఆస్తులు ఒక ప్రత్యేక మత సముదాయానివి గనుక, రాజ్యాంగ అధికరణాలు 25, 26 ప్రకారం ఉండే మత స్వేచ్ఛను, ఆ మత సంస్థలను ఆ మతాలకు చెందినవారే నిర్వహించుకోవాలనే నిబంధనను ఈ మార్పులు ఉల్లంఘిస్తున్నాయి. హిందూ, క్రైస్తవ, బౌద్ధ, జైన, పార్సీ మత సంస్థల ఆస్తులకు లేని నియమనిబంధనలు వక్ఫ్ ఆస్తులకు విధించడం రాజ్యాంగంలోని సమానత్వ సూత్రానికి, మత ప్రాతిపదిక మీద వివక్ష ఉండగూడదనే సూత్రానికి, అంటే అధికరణం 14, 15లకు వ్యతిరేకం. ఒక వక్ఫ్ ఆస్తి వక్ఫ్ దా ప్రభుత్వానిదా అనే వివాదంలో ప్రభుత్వాధికారికే నిర్ణయాధికారం ఇవ్వడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం. మత, ధార్మిక సంస్థలు రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్నాయి గనుక రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా వాటి మీద అధికారం ఉంటుంది. కాని కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను రద్దు చేస్తున్నది. రాజ్యాంగ అధికరణం 300 ప్రకారం ఎవరైనా తన ఆస్తిని తన ఇష్టప్రకారం ఎవరికైనా ఇవ్వవచ్చు. కాని ఐదు సంవత్సరాలు ముస్లిం ఆచారాలను పాటిస్తేనే వక్ఫ్ కు దానం ఇవ్వాలని నిబంధన రాజ్యాంగ అధికరణం 300 ఉల్లంఘన.


ఇటువంటి అనేక రాజ్యాంగ వ్యతిరేక, రాజ్యాంగ ఉల్లంఘన నిబంధనలు కొత్త చట్టంలో ఉన్నాయి గనుక ఈ చట్టం మీద వెంటనే అనేక వివాదాలు చెలరేగాయి. సుప్రీంకోర్టులో ఈ చట్టాన్ని సవాలు చేస్తూ అనేక రాజకీయ పార్టీలు, ముస్లిం సంస్థలు, వ్యక్తులు పిటిషన్లు దాఖలు చేశారు. చట్టాన్ని సమర్థిస్తూ హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గడ్, అస్సాం %-% అంటే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు వచ్చాయి. అలా దాదాపు వంద పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు 2025 ఏప్రిల్ 16 నుంచి విచారణ చేపట్టింది. అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ జరగగా, కొత్త న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి, మరొక న్యాయమూర్తి జస్టిస్ ఎ జి మసీహ్ మే 15 నుంచి వాదప్రతివాదనలు వింటూ, సెప్టెంబర్ 15న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు.

ఈ చట్టం కొట్టవచ్చినట్టుగా ఎన్నో రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడగా, మధ్యంతర తీర్పు మొత్తం చట్టం మీద స్టే ఇవ్వడానికి నిరాకరించడం రాజ్యాంగ వ్యతిరేకం, హాస్యాస్పదం, అభ్యంతరకరం. "చట్టంలోని కీలక నిబంధనల మీద సుప్రీంకోర్టు స్టే" అని పత్రికలు, ఛానళ్లు అన్నాయి గాని వాస్తవానికి మధ్యంతర తీర్పు చట్టం మీద పూర్తి స్థాయి స్టే విధించకపోవడం ద్వారా సంఘ్ పరివార్ ప్రభుత్వ ప్రయత్నాల దిశను ఆమోదించింది. "మొత్తంగా స్టే ఇవ్వడం అరుదైన వాటిలోకెల్లా అరుదైన సందర్భంలోనే చేయాలి" అని రాజ్యాంగ ఉల్లంఘన అరుదైన చర్య కాదన్నట్టుగా సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. "ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వం తీసుకునే ఏ చర్య అయినా రాజ్యాంగబద్ధమనే భావించాలి" అని ఒక దుర్మార్గమైన, అన్ని ప్రభుత్వ చర్యలకూ ఆమోదం తెలిపే వాక్యం కూడా మధ్యంతర తీర్పులో ఉంది.

మధ్యంతర తీర్పు చేసిన ఒకే ఒక మేలు వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదంలో ప్రభుత్వాధికారి తీర్పరిగా ఉండగూడదనే ప్రకటన మాత్రమే. నిజానికి సహజ న్యాయ సూత్రాల ప్రకారం ఇద్దరి మధ్య వివాదం వచ్చినప్పుడు ఆ ఇద్దరిలో ఒకరికి తీర్పరి స్థానం ఇవ్వడం జరగదు. చట్టం పొందుపరిచిన ఆ దుర్మార్గం మీద సుప్రీంకోర్టు ప్రస్తుతానికి స్టే ఇచ్చింది.

కాని అదే సమయంలో వక్ఫ్ బోర్డులో, వక్ఫ్ కౌన్సిల్ లో ముస్లిమేతర సభ్యులకు స్థానం ఇవ్వడం గురించి, అసలు ముస్లింలను మైనారిటీగా మార్చడం గురించి సుప్రీంకోర్టు తప్పు పట్టలేదు. ఇతర మత సంస్థలలో ఎక్కడా ఆ మతానికి చెందనివారికి సభ్యత్వం లేదనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. కౌన్సిల్ లో 22 మందిలో ముస్లింలు 10 మంది, బోర్డులో 11 మందిలో ముస్లిలు నలుగురు ఉంటే చాలునని చట్టం చెప్పగా, సుప్రీంకోర్టు దాన్ని పూర్తిగా కొట్టివేసే బదులు, ముస్లిమేతరుల సంఖ్య మీద పరిమితి విధించింది. అలాగే ఐదు సంవత్సరాల ముస్లిం ఆచారపరుడిగా ఉండడం అనే నిబంధనను కొట్టివేయకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు విధించేవరకు తాత్కాలికంగా పక్కన పెడుతున్నానని అన్నది. శతాబ్దాలుగా ఉన్న వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ కాగితాలు అడగడం అసందర్భం కాగా సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు దాన్ని కొట్టివేయకుండా, తుదితీర్పులో చూద్దామని అంది.

తుది తీర్పు ఎలా ఉండబోతుందో గాని, మధ్యంతర తీర్పులోనే సుప్రీం కోర్టు తన రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను విస్మరించింది.



**ఎన్ వేణుగోపాల్**
కవి, సాహిత్య విమర్శకుడు, పాత్రికేయుడు, ప్రజా వక్త, వ్యాఖ్యాత, రాజకీయ, ఆర్థిక,సామాజిక అంశాలపై కాలమిస్ట్.

## ఊర్లో ఏముంది

ఊర్లో ఏముందంటే...,

ఆకలి పసిగట్టి కడుపు నింపే
మా అమ్మ ఉంది
నీడలా వెన్నంటే ఉంటూ
కంచెలా కాపు కాచే మా నాన్న ఉన్నాడు

కలుషితం లేని
ఆహ్లాదకర వాతావరణం ఉంది
తారతమ్యం లేకుండా వరుసలతో
ఆప్యాయంగా పలకరించుకునే బంధాలున్నాయి

పచ్చని పొలం గట్ల పై తిరిగిన
అందమైన అనుభవాల
తీపి జ్ఞాపకాలున్నాయి
తొలి పొద్దున లేవగానే వినే
కోయిల కమ్మని రాగాలున్నాయి

పంట చేన్లో ఒకరి సద్ది మూట
ఒకరు పంచుకుని తినే మంచి
మనసుల కలివిడితనం ఉంది
చలువను అందిచి మమతానురాగాలు
పంచే మా మట్టిల్లు ఉంది

ఐకమత్యంతో కలిసి మెలిసి
జీవించి నడిచే గుణముంది
అన్నిటికన్నా మన మనసుకు
విలువైనది అవసరమైనది
మనశ్శాంతి మెండుగా ఉంది.

ఎం రాజశేఖర్ ఆదోని
9381004519.

## శిథిలమైన శరీరాన్ని దారంతో కుట్టుకోని...!!

ఇప్పడు నువ్వు ఒక నిషేధాన్ని
నిషేదించాల్సి ఉంది
ఇప్పడు నువ్వు నీ అస్థిత్వాన్ని
నిరూపించుకోవాల్సి ఉంది
అడవిలో కోవర్ట్ ఆపరేషన్లతో
రాజ్యం హత్యలు చేస్తూ
ఆదివాసి గూడెలల్లో
యుద్ధ విమానాలతో
బాంబులు వర్షం కురిపించిన సరే
నీ ఉనికిని
ఆవిష్కరించుకొవాల్సి ఉంది
శత్రువును ఎదిరించడమే
నీ ధ్యేయమైనప్పుడు
ఏ మార్గాన్ననుసరిస్తేనేం ?
శత్రుశేషం నీ ఆశేషత్యానికి దారి తీయవచ్చు
హంసాహస్తం రహస్యంగా
అమాయకుల్ని
పిడికిళ్ళలో బందిస్తోంది
వెన్నుపోటు పోడిచే వాళ్ళు
ఆత్మల్ని వాళ్ళ పాదాల దగ్గర పరుస్తున్నారు
సద్దు మణిగిందని సమసిపోయిందని
భుజాలు చర్చుకుంటున్నప్పడే
నివురు గప్పిన నిప్పులా
ఉవ్వెత్తున ఎగసి పడాలి.!
ఎన్కౌంటర్ల చితిమంటల్లోంచి
జ్వాలిస్తున్న మానవుడవై
తిరిగి ఉద్భవించాలి
నిర్బంధాల కింద
నిషేధాల కింద
శరీరం శిథిలమైన
శిథిలమైన శరీరాన్ని
రహస్యపు దారంతో కుట్టుకొని
ఉద్యమానికి ఉపిరి పోయాలి

శోభరమేష

# అతలాకుతలంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ- తీరుతెనులు!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేది దేశాలు, ప్రాంతాలు, సంస్థలు, వ్యక్తుల మధ్య జరిగే ఉత్పత్తి, వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక లావాదేవీల సమగ్ర వలయం. ఇది కేవలం డబ్బు ప్రవాహం లేదా వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా, సాంకేతికత, రాజకీయాలు, పర్యావరణం, సమాజం, సాంస్కృతిక ప్రభావాలతో కూడిన ఒక విస్తారమైన గ్లోబల్ నెట్వర్క్. 21వ శతాబ్దంలో గ్లోబలైజేషన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధస్సు (ఏఐ) వాతావరణ మార్పుల వంటి అంశాలు దీని స్వభావాన్ని వేగంగా మార్చుతున్నాయి. చైనా ,అమెరికాప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపించే రెండు ఇంజిన్లు. కానీ 2025 నాటికి ఈ రెండు దేశాల గతి, సమస్యలు, పాలసీ అడుగులు ఒకేలా లేవు. అమెరికా "సాఫ్ట్-ల్యాండింగ్" వైపు కాస్త మందగించిన వేగంతో సాగితే, చైనా "పునరుత్థానం ,నిర్మాణాత్మక బలహీనతలు" మధ్య ఓ కొత్త సమతుల్యాన్ని వెతుకుతోంది. ఇరు దేశాల వైఖరి, ఉపాధి-ద్రవ్యోల్బణ గణాంకాలు, బడ్డీ రేట్లు, పరిశ్రమ-వాణిజ్య ప్రతిస్పందనలు , రియల్ ఎస్టేట్/టెక్ ధోరణులుఇవన్నీ కలిపి ప్రపంచ సరఫరా శృంఖలలు నుంచి కమ్మాడిటీ ధరల వరకు ప్రభావం చూపుతున్నాయి.

ఐఎంఎఫ్ తాజా అంచనాల ప్రకారం, 2025లో చైనా వృద్ధి రేటు సుమారు 4.8% చుట్టే ఉంటుందని అప్డేట్ చేశారు. అమెరికా అయితే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల సరాసరి కంటే మెరుగ్గానే ఉన్నప్పటికీ, 2025లో మితమైన వృద్ధి వైపు కదులుతుందని గ్లోబల్ చిత్రంలో కనిపిస్తోంది. ఇక్కడ కీలకయచైనాకు "మూలసంరచనా" సమస్యలు ఎక్కువ, అమెరికాకు "చక్రాకార" మందగింపు ఎక్కువ.

అమెరికాలో ఆగస్టు 2025కి నిరుద్యోగం 4.3% వద్దే ఉంది. ఇది చారిత్రకంగా తక్కువ శ్రేణిలోనే,సెప్టెంబరులో ప్రైవేట్ పేరోల్స్ ఏడిపి గణాంకాల ప్రకారం క్షీణించిన సంకేతాలు ఇచ్చినా, అధికారిక బిఎల్ఎస్ డేటా ప్రకటనలు షెడ్యూల్ ప్రకారమే వస్తాయి. ద్రవ్యోల్బణం కోర్-పట్టికల్లో 3% చుట్టూసెంట్రల్ బ్యాంక్ లక్ష్యం (2%) కన్నా పైగానే ఉన్నా, దిగజార్పు దిశ కొనసాగుతోంది.

చైనాలో బిగ్-పిక్చర్ వేరుగాఉంది: మొత్తం నిరుద్యోగం 5% పైకి, ముఖ్యంగా 16-24 వయసులో యువ నిరుద్యోగం కొత్త లెక్కింపు విధానంపైనే అయినా 18-19 వరకూ పెరిగిందన్న తాజా రిపోర్టులు వస్తున్నాయిఇది వినియోగదారుల విశ్వాసాన్ని, గృహాల డిమాండ్ను చల్లబరచే అంశం. ఫెడరల్ రిజర్వ్ సెప్టెంబర్ 17, 2025న ఫెడరల్ ఫండ్స్ రేట్ పరిధిని 4-4.25కి క్వార్టర్ పాయింట్ తగ్గించిందు"ఉపాధి-పక్ష రిస్కులు పెరిగాయి" అనేది వారి వ్యాఖ్య. ఇది అమెరికా పక్షాన "ఓర్పైన సడలింపు" సంకేతం.

చైనాలో మాత్రం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా మే 2025లో వన్-ఇయర్ ఎల్పిఆర్ని 3.10% నుంచి 3.00%కు, ఫైవ్-ఇయర్ ఎల్పిఆర్ని 3.60% నుంచి 3.50%కు కట్ చేసి, తరువాతి నెలల్లో స్థిరంగానే ఉంచింది. హౌసింగ్-లోన్స్, వ్యాపార రుణాలపై భారాన్ని తేలిక చేయడమే లక్ష్యం.

2.వరల్డ్ ఎకనామిక్ అవుట్లుక్ (డబ్ల్యూ ఈ ఓ) అనేది ఐఎంఎఫ్ సిబ్బంది చేసే అవకాశాలు, విధానాల సర్వే, ఇది సాధారణంగా సంవత్సరానికి రెండుసార్లు ప్రచురించబడుతుంది, మధ్యలో నవీకరణలు ఉంటాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క విశ్లేషణలు అంచనాలను సమీప, మధ్యస్థ




కాలంలో అందిస్తుంది, ఇవి ఐఎంఎఫ్ దాని సభ్య దేశాలలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పరిణామాలు, విధానాలపై నిఘాలో అంతర్భాగమైన అంశాలు. అవి అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేసే అంశాలను పరిశీలిస్తాయి ప్రస్తుత ఆసక్తి ఉన్న అంశాలను పరిష్కరిస్తాయి.

వరల్డ్ ఎకనామిక్ అవుట్లుక్ అనేది ఐఎంఎఫ్ సిబ్బంది చేసే అవకాశాలు, విధానాల సర్వే, ఇది సాధారణంగా సంవత్సరానికి రెండుసార్లు ప్రచురించబడుతుంది, మధ్యలో నవీకరణలు ఉంటాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క విశ్లేషణలు, అంచనాలను సమీప, మధ్యస్థ కాలంలో అందిస్తుంది, ఇవి ఐఎంఎఫ్ దాని సభ్య దేశాలలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక పరిణామాలు విధానాలపై నిఘాలో అంతర్భాగమైన అంశాలు. వారు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేసే సమస్యలను పరిశీలిస్తారు, ప్రస్తుత ఆసక్తి ఉన్న అంశాలను పరిష్కరిస్తారు.

### ప్రపంచ ఆర్థిక వ్యవస్థ: నిరంతర అనిశ్చితి మధ్య బలహీనమైన స్థితిస్థాపకత

2025 సంవత్సరానికి ప్రపంచ వృద్ధి 3.0 శాతంగా, 2026లో 3.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్లుక్ నుండి పెరిగిన సవరణ. ఇది సుంకాల ముందు ఫ్రంట్-లోడింగ్, తక్కువ ప్రభావవంతమైన సుంకాల రేట్లు, మెరుగైన ఆర్థిక పరిస్థితులు, కొన్ని ప్రధాన అధికార పరిధిలో ఆర్థిక విస్తరణను ప్రతిబింబిస్తుంది. ప్రపంచ ద్రవ్యోల్బణం తగ్గుతుందని అంచనా వేయబడింది, కానీ యూఎస్ ద్రవ్యోల్బణం లక్ష్యాన్ని మించి ఉంటుందని అంచనా వేయబడింది. అధిక సుంకాలు, పెరిగిన అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నుండి ప్రతికూల ప్రమాదాలు కొనసాగుతున్నాయి. విశ్వాసం, అంచనా వేయడం, స్థిరత్వాన్ని పునరుద్ధరించడం ఒక ముఖ్యమైన విధాన ప్రాధాన్యతగా మిగిలిపోయింది.

ప్రపంచ ఆర్థిక పరంగా ప్రతికూల పరిస్థితులు తీవ్రమవుతున్నందున ప్రపంచ వృద్ధి మందగించిందని తాజాపవీరల్డ్ ఎకనామిక్ అవుట్లుక్పనివేదిస్తోంది. విధాన మార్పుల, అనిశ్చితులు కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటికీ, వృద్ధి-ద్రవ్యోల్బణ ట్రేడ్-ఆఫ్లను తిరిగి సమతుల్యం చేయడానికి, బఫర్లను పునర్నిర్మించడానికి, మధ్యస్థ-కాలిక వృద్ధిని పునరుజ్జీవింపజేయడానికి విధానాలను క్రమాంకనం చేయాలి, తద్వారా అంతర్గత, బాహ్య అసమతుల్యతలను తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహించే, లింగ అసమానతలను తగ్గించే, స్థానిక కార్మిక మార్కెట్ డిమాండ్లతో వలసదారుల నైపుణ్యాల అమరికను పెంచే విధానాలు నెమ్మదిగా ఆర్థిక వృద్ధి , ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల పెట్టుబడితో కలిపి ఉన్నప్పుడు.

3.ప్రపంచ వృద్ధి:2025 - 2026 రెండింటిలోనూ ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, అక్టోబర్ 2024 వరల్డ్ ఎకనామిక్ అవుట్లుక్ అంచనా నుండి పెద్దగా మారలేదు, యునైటెడ్ స్టేట్స్లో పెరుగుదల సవరణతో ఇతర చోట్ల తగ్గుతున్న సవరణలను భర్తీ చేస్తుంది. స్వల్పకాలిక దృక్పథం విభిన్న మార్గాల ద్వారా వర్గీకరించబడుతుంది, అయితే వృద్ధికి మధ్యస్థ-కాలిక నష్టాలు ప్రతికూలతకు వంగి ఉంటాయి. పునరుద్ధరించబడిన ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ద్రవ్య విధాన పివోట్కు అంతరాయం కలిగించవచ్చు, ఇది ఆర్థిక స్థిరత్వం , ఆర్థిక స్థిరత్వంపై చిక్కులను కలిగిస్తుంది. విధాన మిశ్రమం ట్రేడ్-ఆఫ్లను సమతుల్యం చేయాలి, బఫర్లను పునర్నిర్మించాలి.తాజా పవీరల్డ్ ఎకనామిక్ అవుట్లుక్పప్రపంచ వృద్ధి స్థిరంగా ఉన్నప్పటికీ బలహీనంగా ఉందని నివేదిస్తోంది, నష్టాల సమతుల్యత ప్రతికూలంగా ఉంది. ద్రవ్యోల్బణం తగ్గుతూ ఉండటంతో ద్రవ్య విధానం సడలించబడుతున్నందున, ఆర్థిక విధానం స్థిరమైన మార్గంలో ఉందని నిర్ధారించుకోవడానికి , ఆర్థిక బఫర్లను పునర్నిర్మించడానికి గేర్లను మార్చడం అవసరం. ఇటీవలి ప్రపంచ ద్రవ్యోల్బణంలో ద్రవ్య విధానం పాత్రను, నిర్మాణాత్మక సంస్కరణల సామాజిక ఆమోదయోగ్యతను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం భవిష్యత్తులో స్థిరమైన, వేగవంతమైన వృద్ధిని ప్రోత్సహించడానికి కీలకం.

ప్రపంచ వృద్ధి ఏప్రిల్ 2024 ప్రపంచ ఆర్థిక దృక్పథం అంచనాకు అనుగుణంగా ఉంటుందని అంచనా వేయబడింది, ఇది 2024లో 3.2 శాతం , 2025లో 3.3 శాతంగా ఉంటుంది. ద్రవ్యోల్బణం తగ్గింపుపై సేవల ద్రవ్యోల్బణం పురోగతిని అడ్డుకుంటుంది, ఇది ద్రవ్య విధాన సాధారణీకరణను క్లిష్టతరం చేస్తుంది. అందువల్ల ద్రవ్యోల్బణానికి తలక్రిందుల ప్రమాదాలు పెరిగాయి, వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, విధాన అనిశ్చితి పెరిగిన సందర్భంలో, ఇంకా ఎక్కువ వడ్డీ రేట్లకు ఎక్కువ అవకాశం పెరుగుతుంది. ధర స్థిరత్వాన్ని సాధించడానికి, తగ్గిన బఫర్లను తిరిగి నింపడానికి విధాన మిశ్రమాన్ని జాగ్రత్తగా క్రమం చేయాలి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, వృద్ధి కోసం సమగ్ర, సమతుల, సహకారపూర్వక దృక్పథం అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు సమాన అవకాశాలు పొందేలా సమాన వాణిజ్య విధానాలు, న్యాయమైన పెట్టుబడి అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం పంచుకోవడం కీలకం. ద్రవ్యపరమైన స్థిరత్వం కోసం కరెన్సీ మార్కెట్లలో పారదర్శకత, బ్యాంకింగ్ నియంత్రణ బలపరచడం, మితమైన వడ్డీ విధానాలు అవసరం.

అదే సమయంలో సుస్థిర అభివృద్ధిపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం ం పునరుత్పాదక ఇంధనాల వినియోగం, పర్యావరణానికి అనుకూలమైన పరిశ్రమలు, వనరుల సమర్థ వినియోగం వలన ఆర్థిక వృద్ధి దీర్ఘకాలికం, పర్యావరణహితం అవుతుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలను సమానంగా అందుబాటులో ఉంచడం ద్వారా చిన్న వ్యాపారాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా గ్లోబల్ మార్కెట్లో నిలదొక్కుకోవచ్చు.ముఖ్యంగా, అంతర్జాతీయ సహకారం ఆర్థిక సంక్షోభాల సమయంలో సమన్వయం, వాణిజ్య వివాదాల పరిష్కారం, పేదరికం తగ్గించే గ్లోబల్ విధానాలు భవిష్యత్లో ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రపంచ స్థాయిలో సమతుల అభివృద్ధి సాధించడంలో దోహదపడతాయి. ఈ మార్గంలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత బలంగా, స్థిరంగా, ప్రతి దేశానికి అవకాశాలు కల్పించేలా మారగలదు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మొయినాబాద్, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక బీఆర్ఎస్ కార్యకర్త నాయకులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మాజీ హెూంమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని మొయినాబాద్ మండల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి నాయకులతో కలిసి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో శుక్రవారం మొయినాబాద్ బీఆర్ఎస్ మండల నాయకులతో ఆయన కలిసి సబితా ఇంద్రారెడ్డి రెడ్డిని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. అందరితో కలిసి పనిచేయాలని సూచించారు. ఏది ఏమైనా అన్ని స్థానాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుగా గెలుపొందేందుకు కృషి చేయాలని సబితా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

- రూ.18.800, 3-సెల్ ఫోన్‌లు, బైక్, కత్తి, 1-చేతి కడియం, స్వాధీనం
- ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్
- బాలున్ని జువైనల్ హెూమ్‌కు తరలింపు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** 48 గంటల్లోనే సంగారెడ్డి జిల్లా పోలీసులు దారిదోపిడి కేసును చేదించడం జరిగింది అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెర్వు, కొండాపూర్ పోలీసు స్టేషన్ల పరిధిలో సెప్టెంబర్ 29 అర్ధరాత్రి జాతీయ రహదారి నెంబర్ 65, ముంబై హైవే పై జరిగిన 3-దారి దోపిడి కేసులను జిల్లా పోలీసులు చేదించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఎస్పీ ఆదేశానుసారం కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజు, కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తును ప్రారంభించగా ఆధునిక సాంకేతికత ఆధారంగా కేవలం 48 గంటలలోనే దారిదోపిడికి పాల్పడిన నిందితుల ఎ 1, ఎ 2 మరియు చట్టంతో విభేదించిన బాలుడు ముగ్గురు వ్యక్తుల నుండి దొంగసొత్తు రూ: 18.800, 3-సెల్ ఫోన్ లు, దొంగతనానికి వినియోగించిన బైక్, కత్తి, 1-చేతి కడియం, స్వాధీనం చేసుకొని న్యాయస్థానం, జువైనల్ హెూమ్‌లో హాజరుపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ




నిందితులు ఎ1, ఎ2 మరియు చట్టంతో విభేదించిన బాలుడు ముగ్గురు వెల్డింగ్ షాప్ లో వెల్డింగ్ పనులు చేస్తూ, చెడు అలవాట్లకు భానిసలై, వచ్చిన సంపాదన సరిపోక, తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలని దొంగతనాలు అలవాటు పడినట్టు తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో వీరు ఒక హత్యకేసులలో జైలుకు వెళ్ళివచ్చారన్నారు. జల్సాలకు డబ్బులు సరిపోక హైదరాబాద్ చుట్టూ పక్కల ఉన్న హైవే రోడ్ల పక్కన నిర్మానుష ప్రదేశాలలో ఏదైనా దోపిడి, దొంగతనాలు చేసి, సులబంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకొని, ముగ్గురు నిందితులు కలిసి ఈశ్వర్ సింగ్ బైక్ నెంబర్ లేని, ఎరుపు రంగు గల పల్సర్ బైక్ పై సంగారెడ్డి, జహీరాబాద్ వైపు ముంబై రోడ్ పైన సెప్టెంబర్ 29 మధ్యరాత్రి అందాజ 12:30 గంటల సమయంలో (1) పటాన్చెరు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బ్రిడ్జి క్రింద జాతీయ రహదారి నెంబర్ 65 లో ఆగి ఉన్న లారీల వద్దకు వెళ్ళి డ్రైవరు, క్లీనర్ లను కత్తి తో బెదిరించి, రూ.25 వేలు, ఒకసెల్ ఫోన్ (2) అందాజ 01:40 గంటల సమయంలో కొండాపూర్ మండలం, మల్కాపూర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి నెంబర్ 65 పై ఆగి ఉన్న లారీ వద్దకు వెళ్ళి, డ్రైవర్ ను డబ్బులు ఇవ్వమని కత్తి తో బెదిరించి, కొట్టి, కత్తితో పొడిచి, పారిపోయారు. (3) ప్యాలస్ హెూటల్ వద్ద అందాజ 02:15 గంటల సమయంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ వద్దకు వెళ్ళి కత్తితో బెదిరించి, అట్టి వ్యక్తి నుండి రూ. 5 వేల రూపాయలు ఒకసెల్ ఫోన్ దొంగిలించుకొని పారిపోయారని తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు. జిల్లాలో ఎలాంటి చట్ట వ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలను చేపట్టడం జరిగిందని, ఎలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షల వెల్లువ



**తాండూరు, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డిని కొడంగల్ లో వారి నివాసంలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాండూరు రాజకీయ అంశాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సీఎం సూచించారని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ , బీరారం మైపాల్ రెడ్డి, కోర్వార్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లిలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**యాచారం, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పనిచేస్తున్నారని మొండి గౌరెల్లి కాంగ్రెస్ నాయకుడు ఎట్టి లక్ష్మయ్య అన్నారు. గురువారం రాత్రి యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లిలో ఎట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రంగారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీగా టపాకాయలు పేల్చి.కేక్ కటింగ్ చేసి పేదలకు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మొండి గౌరెల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం యువతకు ఉద్యోగాలు.ఇతర పథకాలను అమలు జరుగుతున్నాయని చెప్పారు. ఏ శక్తి కూడా కాంగ్రెస్ పార్టీ శక్తి ముందు నిలబడలేదని హెచ్చరించారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికల్లో మొండి గౌరెల్లి లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతామని లక్ష్మయ్య స్పష్టం



చేశారు. ఎమ్మెల్యే రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదమ్మ యాదయ్య, సంఘం రవి, రాజేందర్ రెడ్డి, వర్షముని శ్రీనివాస్. ముతాల్ రెడ్డి, గుడాల రాములు, మేకల కృష్ణయ్య, కుమ్మరి వెంకటయ్య, ఎట్టి నరసింహ, మస్కూరు బుగ్గయ్య, కుంతీ రాములు, ఐలేష్, శివ, జగన్, మహేందర్, రాజశేఖర్, భాను చందర్, ఎట్టి జంగయ్య. మర్పల్లి బాలరాజు.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి

- సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన




**సంగారెడ్డి టౌన్, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహెూమాన్ని మూకుమ్మడిగా ఖండించి అడ్డుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నాడు. శుక్రవారం సీఐటీయూ ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం న్యూ బస్టాండ్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున మాట్లాడుతూ... పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండ దాడులు పాలస్తీనా దేశ ప్రజలపై ఇజ్రాయిల్ మారణహెూమం చేయటాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం, మల్లేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, రైమాన్ కార్యదర్శి వెంకటరాజం, మహబూబ్ ఖాన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, రాజయ్య యాదగిరి, ప్రవీణ్, నాయకులు ప్రసన్న, నాగభూషణం, మల్లేశం, శివ, బాలరాజ్ మల్లేశం, యాదగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ లారీలో మంటలు

- తప్పిన ప్రమాదం



**చేవెళ్ల, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** రోడ్డుపై వెళ్తున్న లారీలో అకస్మాత్తుగా మంటలు చేలరేగిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పామెన గేట్ సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. షాబాద్ మండలం మీదుగా ఎలక్ట్రికల్ పైపులను లోడ్తో చేవెళ్ల మీదుగా ముంబై వెళ్తున్న కంటైనర్ లారీ వెళ్తుంది. అయితే మార్గమధ్యలోని చేవెళ్ల మండలంలోని పామెన గేట్ సమింపలోకి రాగానే కంటైనర్ లారీ క్యాబీన్లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో లారీ డ్రైవర్, క్లీనర్ లారీని రోడ్డు పక్కన నిల్పి బయటకు దూకారు. స్థానికులు గమనించి చేవెళ్ల ఫైర్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో చేవెళ్ల ఫైర్ సర్వీస్ స్టేషన్ వారు వచ్చి మంటలు పూర్తిగా అర్పి వేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. లారీ మాత్రం మంటలతో డ్రైవర్ క్యాబిన్ పూర్తిగా కాలిపోయింది.

## తాండూరులో ఘనంగా దసరా ఉత్సవాలు



**తాండూరు, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పాత తాండూరు బోనమ్మ దేవాలయంలో దసరా పర్వదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావణ దహనం చేసి, శమీ వృక్షంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం, బిఎంఆర్, పైలెట్‌లు మాట్లాడుతూ దేవి నవరాత్రులు జరుపుకొని నేడు విజయదశమి దసరా జరుపుకుంటున్న తాండూర్ నియోజకవర్గ మరియు పట్టణ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.బోనమ్మ అమ్మ వారి దర్శనానికి వచ్చిన భక్తులకు, వ్యాపార వేత్తలకు, హైందవ బందువులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితికీ కావలసిన నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామ అన్నారు అనంతరం పాలపిట్టను దర్శించుకొని రావణ దహనం చేసి శమి పూజా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు అభిమానులు మరియు తదితరులు విజయదశమి వేడుకలో పాల్గొని ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ భేటీ

**తాండూరు, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** దసరా పర్వదిన సందర్భంగా, బుయ్యని శ్రీనివాస్ రెడ్డి స్థానిక కొడంగల్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆత్మీయంగా కలుసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తాండూరు రాజకీయ పరిస్థితులను శ్రీనివాస్ రెడ్డిని అడిగితెలుసుకున్నారు. ఇందుకు సీఎం



రేవంత్ రెడ్డితో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తాండూరు రాజకీయాలతో పాటు అభివృద్ధి గురించి చర్చించారు.

## ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**న్యాల్‌కల్, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని న్యాల్ కల్ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం జహీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే కే.మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలం పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాజ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రాజేందర్ రెడ్డి, అప్పారావు పాటిల్, అశోక్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

- మద్యం బాటిళ్లు స్వాధీనం
- విలువ రూ. 31 వేల పై చీలుకు



**శివ్వంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల, పెద్దగొట్టిముక్ల గ్రామాలలో అక్రమంగా కొనసాగుతున్న నాలుగు బెల్ట్ షాపుల పై శుక్రవారం శివంపేట పోలీసులు ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై దాడులు జరిపి అక్కడున్న మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన ఎండి. మోహిన్, మంత్రి ఎలేందర్, చేగురి శేఖర్ లతో పాటు చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కుమ్మరి నరసింహులు లనుంచి వివిధ రకాల మద్యం బాటిళ్లు 63 లీటర్లు, వాటి విలువ రూ. 31 వేల 658 లు ఉంటుందని, వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

- శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గట్టు, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** గద్వాల నియోజకవర్గంలో గట్టు మండల కేంద్రములో మండల స్థాయిలో నాయకులు, కార్యకర్తలుతో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గట్టు మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే బలపర్చిన అభ్యర్థిని గెలిపించి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది. కాబట్టి గ్రామంలో ప్రతి చోట చర్చను పెట్టాలి గతంలో నాయకులు గ్రామాలను ఏ విధంగా చూసేవారు ఎమ్మెల్యే గెలిచిన ఈ ఏడేళ్ల కాలంలో గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారు. తన వంతు సహకారంతో ప్రభుత్వాల సహకారతో అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మంచి సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేసి గెలిపించుకుని ఎమ్మెల్యే




నాయకత్వంలో గ్రామాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేసే నాయకుని గెలిపించుకోవాలని తెలిపారు. గ్రామాలలో వర్గ విభేదాలు ఎన్ని ఉన్న వాటిని పక్కకు పెట్టి ఎమ్మెల్యే గారు బలపరిచిన అభ్యర్థిని గెలిపించి ఎమ్మెల్యేగారికి కానుకగా ఈయాలి అప్పుడే మన గ్రామం లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామలు మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది. గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఎన్నికలలో నా గెలుపు కోసం కృషిచేసి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడు ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలు రావడం జరిగింది. ప్రతి ఒక్కరికి అవకాశాలు వచ్చే విధంగా వారి గ్రామాల రిజర్వేషన్లు అనుకూలంగా స్థానిక నాయకత్వం బట్టి ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచుల అభ్యర్థులను గెలిపించి భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతిఒక్క కార్యకర్తలు గుండెల్లో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
04 అక్టోబర్ 2025

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- అవకాశం వేరు...ఆత్మసంతృప్తి వేరు
- ప్రజల గుండెల్లో నిలిచినవాడే నిజమైన నాయకుడు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** ప్రజల గుండెల్లో నిలిచినవాడే నిజమైన నాయకుడని,ప్రజలు టార్చ్ లైట్ వేసి కె.సి.ఆర్ ఏడ అని కారు గుర్తుకు ఓటు వేద్దామని వెతుకుతున్నారని,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పెబ్బేరు మండలం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యచైతన్యవంతులు అని, వాళ్లకు అన్ని తెలుసు అని,మన సేవాభావం,మన ప్రవర్తన,ప్రజల కోసం పోరాడే స్ఫూర్తి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండి మనల్ని ఆదరిస్తారని అన్నారు.ఎన్నికల్లో డబ్బులు ప్రధానం కాదని, ప్రజా సమస్యల పట్ల పోరాడే మనస్తత్వం ఉండాలని, అవకాశం వేరు, ఆత్మసంతృప్తి వేరని,హితోపదేశం చేశారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన ఆశయంతో పాటు ప్రజలలో చైతన్యం తెచ్చి డబ్బు ప్రభావం తగ్గించాల్సిన బాధ్యత కూడా మనది అని అన్నారు.మీ అభ్యర్థిని మీరే నిర్ణయించండని,ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొనే వ్యక్తులను గుర్తించాలని,మీ అభిప్రాయాన్ని గౌరవించే బాధ్యత నేను తీసుకుంటాను అని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.భవిష్యత్తు మనది, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలులుద్దామన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ ఆద్యక్షులు గట్టు యాదవ్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి,పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి,వైస్ చైర్మన్ కరేస్వామి, మాజీ జెడ్.పి.టి.సి పెద్దింటి.వెంకటేష్, విశ్వరూపం, హరిశంకర్ నాయుడు, మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానం



**మల్దకల్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి కుమార్తె అనన్య,పాపిరెడ్డి కుమారుడు పోతుల సత్యనారాయణ రెడ్డి, ఈదుల బాయ్ ధర్మన్న కుమార్తె శ్రీలతప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మెడికల్ కాలేజీలో సీట్లు సాధించారు.శుక్రవారం ముగ్గురు విద్యార్థులకు శాలువా పూలమాలతో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులుతోపాటు సన్మానించారు. గ్రామంలో ముగ్గురికి ఒకేసారి ఎంబీబీఎస్ సీట్లు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతాప్, సంజీవరెడ్డి, పాపిరెడ్డి, విజయ్ మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధర్మన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని వారు అభినందించారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



**వెల్దండ, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కొత్త సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పొనుగోటి రవీందర్ రావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని కొత్త గ్రామంలో కేపీఎల్ సీజన్ 6 ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యహరించి గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ క్రీడల్లో మొదటి బహుమతి గెలుపుపొందిన గెలాక్టిక్ ఫోర్స్ జట్టుకు కొత్త సీనియర్ క్రీడాకారులు కొప్పు నిరంజన్,ముంగల్శెట్టి వెంకట్, పొనుగోటి గోవర్ధన్ రావు, రామోజు ప్రమోద్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు భూత్కురి రవీందర్,శ్యాంపూరి అల్లాజీ, గుల్కల్ శ్రీనివాసులు, పర్వతాలు,జగన్, ఎం శ్రీకాంత్,ఏ శ్రీకాంత్, అభిజిత్, రాము, మీసాల శ్రీకాంత్,విష్ణువర్ధన్,చంటి ఆర్గనైజర్లు అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**వీపనగండ్ల, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎం. కృష్ణయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు కమిటీ జబ్బార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో సిపిఎం పార్టీ జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డులలో పార్టీ బలంగా ఉన్న గ్రామాలలో పోటీలో ఉంటారని అన్నారు. ప్రజా సమస్యల మీద నిరంతరం ఉద్యమం చేస్తూ పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ అని అన్నారు. తెలంగాణలో యూరియా సమస్య వల్ల రైతంగం తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు ఇది కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల రైతంగం ఆందోళన గురవుతున్నారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పోటీ చేసే అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే, ప్రజా నాయకులను సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎం. కృష్ణయ్య, రవి, మండల నాయకులు ఖాజా హుస్సేన్, నిరంజన్, వి. కృష్ణయ్య, బాలగౌడ్, నాగరాజ్, ఆశన్న, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** వీపనగండ్ల పరిధిలోని కల్వరాల గ్రామంలో దసరా పండగ సందర్భంగా కల్వరాల గ్రామంలో దేవి నవరాత్రుల పూజ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సంస్కృతిక మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎల్లవేళల అమ్మ వారి ఆశీస్సులతో సురక్షితంగా ఉండాలని మంత్రి జూపల్లి కోరుకున్నారు. దుర్గా మాత కమిటీ సభ్యులు మంత్రి జూపల్లిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, దయాకర్, మల్లేష్, మహిళలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుర్గా మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**కొల్హారం, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** కొల్హారం మండలం తుక్కాపూర్ గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలుపరచడంలో విఫలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, బిఆర్ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ దొడ్లే ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బంధంల మల్లేశం,మాజీ వార్డ్ సభ్యులు దొడ్లే విశ్వపతి, ఆరె రవీందర్, బిఆర్ఎస్ నాయకులు ఆరే దత్తు రావు, దొడ్ల శ్రీశైలం, రామయ్య, టేక్మాల్ సిద్ధప్ప, బంధంల శ్రీనివాస్, పాండరీ, రామకిష్టి, ఆయలి శేఖర్, సత్తయ్య, పత్తిగారి శివకుమార్, దొడ్ల శ్రీకాంత్, ఎలుక గంగయ్య, మంగలి కృష్ణ, రాజు, మధు, శేఖర్, బిక్షపతి, భాగయ్య,దుర్గేష్,మంగలి శేఖయ్య, నరహరి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అందరిని చల్లగా చూడాలి



**తూప్రాన్, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** దుర్గామాత అందర్నీ చల్లగా చూడాలని ప్రార్థించినట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మనోహరాబాద్ పండితుడు రాము శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ మల్లేష్ రాష్ట్ర సర్పంచ్‌ల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు పాగాలా అజయ్, కుమ్మరి నాగరాజు, సింగం శ్రీకాంత్, అరికల బాలకృష్ణ, దుర్గామాత దీక్ష తీసుకున్న మాతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట నూతన ఎస్పీగా వినీత్ బాధ్యతలు స్వీకరణ



**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన డాక్టర్ జి.వినీత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంత రం జిల్లా ఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆ యన ఇదివరకు కొత్త గూడెం ఎస్పీగా, మాదాపూర్ డిప్యూ టీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట జిల్లా ఎస్పీగా రావడం జరిగింది. ఎస్పి 2017 (బ్యాచ్) సంవత్సరంలో ఐపిఎస్‌గా నియమితులయ్యారు. డిఎస్పి నల్లపు లింగయ్య జిల్లా పోలీస్ అధికారులు, నరసింహ ఎస్పీకి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరం కొనసాగిద్దామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా, అహింస మార్గాన్ని ఎంచుకున్న మహాత్మా గాంధీ ఎందరికో ఆదర్శ పురుషుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు శ్రీనివాస్, రేష్మ మోబిన్, నాయకులు దిడిగే నాగేష్, నాగుల విజయ్, సమీ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రైతుల ఖాతాలో ధాన్యం బోనస్

- మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** త్వరలో రైతుల ఖాతాలో ధాన్యం బోనస్ వస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మాగనూరు, కృష్ణ లానికి మండలానికి చెందిన రైతులు మంత్రి వాకిరి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో రైతులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన సన్నధాన్యం 500 బోనస్ త్వరలో రైతులకు ఖాతాలో జమవుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధర ఇచ్చి వారి నుంచి ధాన్యం సేకరించి రైతులు నష్టపోకుండా అదనపుగా బోనస్ ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వ పాలసీ కావడం వల్ల త్వరలో జరగబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తదుపరి నిర్ణయానికి అనుగుణంగా రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ చేస్తామని వాకిటి శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలకు నీటి మునిగిన పంట పొలాలను సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నివేదిక ప్రకారం రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవడం లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్, పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ




**కృష్ణ, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ కృష్ణ మండలం పరిధిలోని బోర్డర్ చెక్ పోస్ట్‌లను శుక్రవారం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డర్ చెక్పోస్ట్ ను పరిశీలించి ఇక్కడ జిల్లా పోలీసులతో 24ఐ7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మ్యాప్ ను పరిశీలించి బోర్డర్ లో ఉన్న గ్రామాలను జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, కేసుల రికార్డులు, జనరల్ డైరీ, తనిఖీ చేసి సిబంధికి ప్రతిరోజు రోల్ కాల్ తీసుకోవాలని, పక్కగా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకొని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సరిహద్దు వద్ద పెర్మనెంట్ చెక్పోస్ట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, నిషేధిత పదార్థాలు, దొంగతనాలు, మానవ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడం అత్యవసరమని, చెక్ పోస్ట్ వద్ద పోలీసు బలగాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి సదుపాయాలు ఉండేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధులు పకడ్బందీగా నిర్వర్తించాలని ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలని ఎస్పీ గారు సూచించారు. డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతైన స్పందన కలిగి ఉండాలని బాధితులకు సహాయం అందించాలని తెలిపారు. పోలీసులు క్రమశిక్షణతో పని చేస్తేనే ప్రజలలో పోలీస్ శాఖ పై విశ్వాసం పెరుగుతుందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద అనుమానాస్పద వాహనాలు వ్యక్తులపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలు అక్రమ రవాణా, దొంగతనాలు జరగకుండా నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై.నవీద్, పోలీసు సిబంది ఉన్నారు.

## గాంధీజీ కలలుగన్న భారతదేశ నిర్మాణానికి కృషి చేద్దాం

- నాగర్‌కర్నూల్ జిల్లా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా మున్సిపల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సత్యం, అహింస మానవతా విలువలకు మూలాధారం అని, ఈ సిద్ధాంతాలను పాటిస్తే సమాజంలో మార్పు తప్పక సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, సమానతా సమాజం కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.గాంధీజీ చూపిన మార్గంలో నడిచి ఆయన కలలుగన్న భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

- రంగలీల మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమ దహనం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, మేయర్ తదితరులు






**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 03 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని ఉర్సు రంగాలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో ముఖ్య అతిధులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్,నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి , రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు.

దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 70 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరీంబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం షమీ పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు.వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు.చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కూ లంకశంగా వివరించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి, నగర మేయర్‌తో కలసి రంగశాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ఆప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కరీమాబాద్, ఉరుసు దసరా ఉత్సవ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి రోజున జంతుబలి

- దగ్గరుండి చేయించిన నర్సంపేట సీఐ
- తీవ్ర వివాదాస్పదమైన సంఘటన
- నివేదిక కోరిన ఉన్నతాధికారులు

**నర్సంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి):** దసరా ఉత్సవాల సందర్భంగా జంతు బలి కార్యక్రమం నిర్వహించడం సాంప్రదాయం కానీ గాంధీ జయంతి రోజు జంతు బలి అనేది దేశవ్యాప్తంగా నిషేధం. జంతువులను బలి చేయడం మాంసాన్ని విక్రయించడం నేర మని చట్టాలు చెబుతున్నాయి చట్టాలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో స్థానిక పోలీస్ అధికారి సమక్షంలోనే జంతు బలి చేసిన సంఘటన గాంధీ జయంతి రోజున జరిగింది. గురువారం నర్సంపేట పట్టణంలో విజయదశమి దసరా సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా జంతువు (గొర్రె) బలిస్తుండగా స్థానిక సీఐ దగ్గరుండి కార్యక్రమాన్ని పర్యవేక్షించడం తీవ్ర వివాహ వివాదాస్పదమది. సిఐ ఆధ్వర్యంలోనే కార్యక్రమం జరగడం తీవ్ర విమర్శలు వస్తున్నాయి. చట్టాలపై అవగాహన కలిగిన అధికారి జంతుబలిని ప్రోత్సహించినట్లుగా కార్యక్రమాలు నిర్వహించడం పై విమర్శలు రావడంతో స్థానిక ఆర్డిఓ ఉమారాణి నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిసింది స్థానిక జిల్లా కలెక్టర్ తీవ్ర వివాదాస్పదమైన జంతుబలి సంఘటనపై వివరణ కోరినట్లు తెలిసింది.

## నర్సంపేట ఘటనపై విచారణ కొనసాగుతోంది

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** నర్సంపేటలో గాంధీ జయంతి వేళ ఇన్స్పెక్టర్ సమక్షంలో జంతు బలి ఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్ స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. కాగా గురువారం సాయంత్రం వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర ఈ కార్యక్రమం జరుగగా.. పోలీసులు బందోబస్తు కోసం వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది.

## నరసింహసాగర్‌లో ఆకట్టుకున్న 'రావణ వధ'

- కొత్తపేట రామాలయంలో జమ్మి పూజ నిర్వహించిన భక్తులు



**మంగపేట అక్టోబర్ 03(జనంసాక్షి) :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నరసింహ సాగర్ గ్రామంలో గ్రామస్తులు రావణాసుర వధ ను ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన రావణుడి చిత్రాపటాన్ని దహనం చేశారు. ఈ దృశ్యాన్ని తిలకించడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గ్రామస్తులు ఉత్సవ కమిటీ నీ ఏర్పాటు చేసుకొని వారి ఆధ్వర్యంలోని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్ళు, ఆలయ ప్రాంగణాలు లలో జమ్మి చెట్టులకు శమీ పూజలను వేద పండితులు మంత్రోత్సవాలను నిర్వహించగ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వారు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ప్రజలు పూజ నిర్వహించినటువంటి జమ్మి ఆకులను పెద్దవారికి జమ్మి ఆకులను అరచేతిలో పెట్టి వాళ్ల దీవెనలను అందుకున్నారు.

## వరంగల్ కలెక్టరేట్‌లో గాంధీ జయంతి వేడుకలు




**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 3 (జనం సాక్షి):** మహాత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన రైతు బిడ్డ



**పెద్దవంగర, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మండలంలో పోచారం గ్రామానికి చెందిన పోగు ప్రణిత మహబూబాబాద్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. పోగు భాస్కర్ యమున దంపతుల కుమార్తె ప్రణిత నీట్ పరీక్షలో ప్రతిభను కనబరిచింది. నీట్ ఫలితాల్లో తెలంగాణ స్టేట్ 2798 ర్యాంక్ సాధించి గవర్నమెంట్ మెడికల్ కళాశాల మహబూబాబాద్ లో సీటు సాధించింది. ప్రణిత తండ్రి పోగు భాస్కర్ వ్యవసాయం చేస్తూ మరో పక్క ఆర్ఎంపి వైద్యునిగా పోచారం గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా మెడికల్ సీటు సాధించిన పోగు ప్రణిత ను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## నూతన అనుమతుల పనులు ప్రారంభం



**కాసిపేట అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మందమర్రి ఏరియాలోని కాసిపేట 1వ గని పై నూతన అనుమతుల పనులను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధకృష్ణ ప్రారంభించారు. 3ఎస్-13, 4ఎస్-13, రెండు డిస్ట్రిక్‌లకు అనుమతులు రావడంతో శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను తీసుకురావడానికి అందరూ కృషి చేయాలి అని అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని దీనిలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఓపికతో ఆలోచించి అనుభవం కలిగిన వారి సలహాలతో పనిచేయాలని మందమరి ఏరియాలోని కాసిపేట 1వ గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలని అన్నారు. ఉద్యోగులలో గైహాజర్ శాతం ఎక్కువగా ఉందని వారు సక్రమంగా విధులు నిర్వహించి కుటుంబానికి అండగా నిలవాలని విధులకు రాకపోవడం వల్ల ఆర్థికంగా వెనుకబడి పోతామని దీని వల్ల ఉత్పత్తిపై కూడ ప్రభావం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి గ్రూప్ ఏజెంట్ డి రాంబాబు, గని మేనేజర్ డి సతీష్, సేఫ్టీ అధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సర్వేయర్ ప్రభాకర్, ఇంజనీర్ రామకృష్ణ, పాల్గొన్నారు

## గుడుంబా రవాణా.. ఇద్దరు అరెస్టు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):** ఆత్మకూర్ శివారులో పోలీసులు గుడుంబా రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకున్నారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి. నర్సింహారావు, సిబ్బంది జె. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, పి. స్వాతిలతో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా, రాజరాజేశ్వర హోటల్ సమీపంలో ఒక టీవీఎస్ ఎక్సెల్ బైక్‌పై ఒక మహిళ, ఒక బాలుడు వెళుతున్నారని గమనించారు. పోలీసులను చూసి ఆగిపోవడంతో వారిని ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద 21 ప్యాకెట్లలో 42 లీటర్ల గుడుంబా దొరికింది. దీని విలువ సుమారు రూ. 8,400గా అంచనా. వీరిలో మహిళను మూడు శారధ (55), కూలీ, రేలకుంట గ్రామం, నల్లబెల్లి మండలంగా, బైక్ నడిపిన బాలుడిని హలావత్ తిరుపతి (16), విద్యార్థి, అదే గ్రామానికి చెందినవాడుగా గుర్తించారు. స్వాధీనం చేసిన గుడుంబా నుండి 180 ఎంఎల్ శాంపిల్ తీసి రసాయన పరీక్షలకు పంపించారు. మిగతా గుడుంబా, బైక్, అలాగే నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎస్ హెచ్ ఓ కి అప్పగించినట్టు పోలీసులు తెలిపారు.

## పీజీ సీట్లు పొందిన విద్యార్థులు 8లోపు సెల్ఫ్ రిపోర్టు చేయాలి

- బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎంకామ్ పీజీ కోర్సులలో సిపి గెట్ ద్వారా మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు ఈనెల 8వ తేదీలోపు కళాశాలలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఒరిజినల్ టిసి, ఇతర విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్, సెల్ఫ్ రిపోర్టింగ్ ఫీజు ఆన్లైన్లో చెల్లించి అక్నాలెడ్జ్మెంట్ కళాశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లు 9959269975, 9440937675 లలో కళాశాలలో సంబంధిత పీజీ విభాగంలో సంప్రదించాలని కోరారు.

## పేదలకు అండగా సంఘమిత్ర ట్రస్ట్

- ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సంఘమిత్ర ట్రస్ట్ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాద ఓదేలు ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందగా, విషయం తెలుసుకున్న సంఘమిత్ర ట్రస్ట్ వైస్ చైర్మన్ గుర్రపు రాజయ్య శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ట్రస్టు తరపున రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అత్యవసర సమయాల్లో ఆర్థిక సహాయం అందించడానికి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల లెక్చరర్ జి. నరేందర్, తోట సాగర్, సాద జోగులు, చిలుక రమేష్, గోస్కుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

- బిజెపి మండలాల ఇన్చార్జిల నియామకం
- జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 3 (జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటుతామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం అన్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలో 7 మండలాలకు సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు నియమించిన వివిధ మండలాల ఇన్చార్జిల పేర్లు ఆయన వెల్లడించారు. కాగజ్ నగర్ మండల ఇన్చార్జిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, సిర్పూర్ టి మండల ఇన్చార్జిగా సిందమ్ శ్రీనివాస్, కౌటాల మండల ఇన్చార్జిగా మాజీ జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, చింతల మానేపల్లి ఇన్చార్జిగా కాగజ్నగర్ మండల పార్టీ అధ్యక్షులు శివ కుమార్ నాయక్, బెజ్జూర్ మండల ఇన్చార్జిగా బిజెపి తాలూకా కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పెంచికల్పేట్ మండల ఇన్చార్జిగా మాజీ కౌన్సిలర్ దెబ్బతి శ్రీనివాస్, దహ గమ్ మండల ఇన్చార్జిగా బెజ్జూరు మండలం మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్లను నియమించినట్లు శ్రీశైలం వివరించారు. వీరి ఆధ్వర్యంలో మండలాల్లో సర్వేలు నిర్వహించి గెలిచే సత్తా ఉన్న అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నవయుగ మూర్తికి అన్నపూర్ణ పురస్కారం అవార్డు



**నిర్మల్ రూరల్, అక్టోబర్3 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణానికి చెందిన నవయుగ మూర్తి(గురు స్వామి)కి శ్రీ మహా శాస్త్ర సేవా ట్రస్ట్(ఉప్పల్)అన్నపూర్ణ పురస్కారం 2025 అవార్డును శుక్రవారం ప్రకటించారు. 2019లో ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి వైరస్ ను సైతం లెక్కచేయకుండా నేనున్నానని ఆకలితో అలమటిస్తున్న ఎంతోమందికి మూర్తి ఆకలి తీర్చారు. కరోనా వైరస్ లాక్ డౌన్ సమయంలో సుమారుగా 68 రోజులపాటు కరోనా బాధిత కుటుంబాలు,విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, వైద్యాధికారులు,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,సానిటరీ సిబ్బందికి ప్రతిరోజు రెండు పూటలా అన్నదానం చేశారు.సేవా భావం కలిగి ఉన్న నవయుగ మూర్తి సేవలను గుర్తించి శ్రీ మహా శాస్త్ర సేవ ట్రస్ట్ పురస్కారం ప్రధానం చేశారు.ఈ పురస్కారాన్ని ఈనెల 4వ తేదీన హైదరాబాద్ లోనీ త్యాగరాయ గాన సభ(చిక్కడపల్లి, హైదరాబాద్) లో అందజేయడం జరుగుతుందని ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఎస్.రాజు గురుస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూర్తి సేవాభావం వెలకట్టలేనిదని తెలిపారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ఇంకా చేయాలని అలాగే మున్ముందు ఆధ్యాత్మిక, సనాతన, ధర్మ దైవ సేవలో కృషి చేయాలని మూర్తిని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## దసరా ఉత్సవాల్లో పోలీసుల సేవలు సూపర్..



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 03(జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ ఉరుసు గుట్ట రంగలీల మైదానం వద్ద గురువారం సాయంత్రం నిర్వహించిన రావనవత దసరా ఉత్సవాలకు ఎస్పీ శుభం ప్రకాష్ నేతృత్వంలో పోలీసుల భారీ బందోబస్తు నిర్వహించారు.అదేవిధంగా వారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా ఉత్సవాలకు వచ్చే ప్రజలకు మూడు రకాల ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఇందులో రెండు రకాల ప్రవేశద్వారాలను డోనర్ పాసులు మీడియా పాసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. పాసులు ఉన్న వ్యక్తులను వారికి కేటాయించిన భారీ కేడ్లలోకి పంపించి ఎక్కడ ఎలాంటి ఆటంకాలు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు.అంతే కాకుండా ఏ ఎస్ పి శుభం ప్రకాష్ ప్రజలతో మమేకమై వారు ఉత్సవాలను ప్రశాంతంగా సంతోషంగా వీక్షించేలా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.చిన్నపిల్లలతో కరచాలనం చేసి వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం మీద గతంలో కంటే ఈసారి ఉత్సవాల్లో పోలీసులు ప్రజలకు చేసిన సేవలు సూపర్.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
04 అక్టోబర్ 2025

# ఇంతకీ స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నట్లా..? లేనట్లా..?

**• అయోమయంలో అభ్యర్థులు..!**

**మధిర, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్నికలు సరైన సమయాని జరుగుతాయా? అనే అనుమానాలను నిపుణులను వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక పోరుకు షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9 నుంచి ఈ ప్రక్రియ మొదలు అవుతుంది. నామినేషన్ల ప్రక్రియ ఆ రోజు నుంచి షురూ కానుంది. అయితే రిజర్వేషన్ల కోటా 50 శాత దాటడంపై హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. విచారణ చేసిన అనంతరం.. అక్టోబర్ 8కి వాయిదా వేసింది న్యాయస్థానం. అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలుకానుండగా.. అక్టోబర్ 8న కోర్టు ఆదేశాలు ఎలా ఉంటాయేననే ఉత్కంఠ నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉంది. మరోవైపు సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇవ్వడంతో రిజర్వేషన్లు 50 శాతం దాటిపోతున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు




చేసింది. బీసీ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉండగా.. ఉత్తర్వులు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. ఇలా కేసు కోర్టులో ఉండగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. 42 శాతం రిజర్వేషన్లను హైకోర్టు కొట్టివేస్తే.. ఏంటన్న విషయంపై ఆందోళన నెలకొంది. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మొదలైంది. చాలా గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు బతుకమ్మ పండుగకు మహిళలకు బహుమతులు ఇవ్వడం మొదలుపెట్టారు. దసరాకు దావత్‌లు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఖర్చు భారీగా అవుతోంది. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పుపై స్థానిక పోరుపై క్లారిటీ వస్తుంది.

# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

**హుజూర్‌నగర్ రూరల్, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించుకొని వ్యాపార రంగాలలో రాణించి పది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని టీపీసీసీ డివిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం లో నూతనంగా ఏర్పాటుచేసిన బుజ్జమ్మ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేసిన అనంతరం ముఖ్య అతిథులుగా వారు పాల్గొని స్థానిక నాయకులతో డీలర్ చెడపంగు జయరాజుతో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతి యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కల్పించుకొని వారి కాళ్లపై వారు నిలబడి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, పిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం నమ్మకంతో వాహనదారులకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ సేల్స్ ఆఫీసర్ ఎం సురేష్ కుమార్, సూర్యాపేట జిల్లా ఫిల్లింగ్ స్టేషన్ల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, మాజీ



ఎంపీటీసీ ఆదిరెడ్డి ,ఎం గోపిరెడ్డి, వి. శేఖర్ రెడ్డి ,సింగారం మాజీ సర్పంచ్ కలకండ జయరాజు, మౌలాలి, కలకండ చిన్నప్ప ,ఇండియన్ ఆయిల్ సేల్స్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ ,బుజ్జమ్మ ఫీలింగ్ సెంటర్ డీలర్ జయరాజు ,గుండెపంగు రమేష్ ,గంధం పాండు, చెడపంగు శంబయ్య ,,మాతంగి గాంధీ, ప్రసాద్, ప్రభాకర్ రావు రత్నకుమారి, ప్రదీప్, బంకా వెంకటరత్నం, మాతంగి రమేష్ సురేష్, అఖిల్, భాను ప్రసాద్, పండు, భవ్య శ్రీ, సోనీ, గగన్ తేజ్, నరసింహారావు, స్వర్ణలత, రాణిమ్మ, పాస్టర్ ఆనందరావు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన అహింసా శాంతి మార్గంలోనే అన్ని అధిగమించవచ్చు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మహాత్మా గాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారానే సమాజంలో ఉన్న సమస్యలు, విభేదాలు, వత్తిడులను అధిగమించొచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. గురువారం మార్కెట్ యార్డ్ గంజిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, తహసిల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలు మరువలేం



**భువనగిరి, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** రెండుసార్లు మంత్రిగా, ఐదు పర్యాయాలు శాసనసభ్యునిగా కమ్యూనిస్టుల కంచుకోటలను బద్దలు కొట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామ గ్రామాన కార్యకర్తలకు అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిస్వార్థంగా సేవలు అందించిన రాం రెడ్డి దామోదర్ రెడ్డి కి యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలో ఘన నివాళులు పిసిసి అబ్జర్వర్ కొత్తగూడెం భద్రాచలం ప్రమోద్ కుమార్ అర్పించారు. ఈ కార్యక్రమం జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేట తుంగతుర్తి, కోదాడ ప్రాంతంలో కమ్యూనిస్టు కంచుకోట కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేజ్ చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్, భువనగిరి పట్టణ సేవాదాల అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అపత్కాలంలో గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకుని నిండు ప్రాణాన్ని కాపాడారు. బుధవారం రాత్రి సుమారు 9 గంటలకు మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు పాల్గొని ముగించుకుని కరీంనగర్‌కు తిరుగు పయనమయ్యారు. మార్గమధ్యలో పెద్దపల్లి శివారుల్లో ఓ ద్విచక్రవాహనదారుడు తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై, గాయాలతో పడి ఉండడాన్ని గమనించి వెంటనే స్పందించారు. వాహనాన్ని సమకూర్చి గాయపడిన వ్యక్తిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రుడికి సకాలంలో అత్యవసర వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

## మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. గురువారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ సత్యం,అహింస, శాంతి వంటి విలువలను పాటిస్తూ దేశానికి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. బాపూజీ నడిచిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ సెక్రెటరీ దున్న శ్యామ్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

**దమ్మపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నేడు అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండల స్థాయి నాయకుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో పార్కలగండిలోని కొబ్బరి తోటలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు మరియు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ %మీూా% మెచ్చా నాగేశ్వరరావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, పార్టీ రైతు సంఘం మండల అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, దారా యుగంధర్, జలగం వాసు, నాయక పోటి సంఘం అధ్యక్షులు నాయకులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,నియోజకవర్గ యువజన అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాస్ రావు, మండల యూత్ అధ్యక్షులు సత్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి



వీరయ్య, మల్లన్న తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్వారీగూడెం పంచాయతీకి చెందిన బుల్లా నాగరాజు, వాడే వసంత్,కొమరం వెంకటేశ్వరరావు, కుర్సం మారప్ప,కాసిని బాలాజీ,బందెల నాగరాజు, గణేష్ పాడు నుంచి ఎర్రగొర్ల సాయి,దురదపాడు నుంచి కుర్సం కవిత జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు మరియు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**• ఎమ్మెల్యే బాలు నాయక్**



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** యువత స్వయం శక్తితో ఎదగాలని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారాన్ని ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నల్గొండ రోడ్ లో ఏర్పాటు చేసిన శ్రీనివాస పెయింట్స్ అండ్ ఎలక్ట్రికల్స్ షాప్ ను నూతనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా యువత తన సొంత కాళ్లపై నిలబడాలని గొప్ప సంకల్పంతో స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించుకొని అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. అనంతరం శ్రీనివాస పెయింట్ అండ్ ఎలక్ట్రికల్స్ నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి భాను ముఖ్య అతిథులుగా వచ్చిన ఎమ్మెల్యే బాలు నాయక్, ఇతర ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, శ్రీరాములు, లింగయ్య కాసుల గణేష్, నక్కెర సాయి, బొడ్డుపల్లి వెంకటయ్య, జగదీష్ రెడ్డి, నారయ్య, నరసింహారావు, రాంబాబు, సైదులు, చంటి, ప్రసాద్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



**సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో స్టోర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెద్దపెద్ద నగరాలలో ఏర్పాటు చేసే కార్పొరేట్ కంపెనీల స్టోర్స్ ను సూర్యాపేట జిల్లా కేంద్రంగా మారిన తర్వాత ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ నగరాలకు వెళ్లకుండా స్థానికంగా ప్రజల ముందుకే ఆయా కంపెనీల స్టోర్స్ వస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన సేవలను అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో జుడియో స్టోర్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కక్కిరేణి చంద్రశేఖర్, కోటగిరి రాధాకృష్ణ,తోట శ్యాంప్రసాద్, రాచర్ల కమలాకర్, కక్కిరేణి మోహన్, శర్మ, కొత్త ఆంజనేయులు, గజ్జల జనార్ధన్, రాచకొండ శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు, ముప్పారపు నరేందర్, డాక్టర్ తోట కిరణ్, పోతగంటి నరసింహారావు, బజ్జూరి శ్రీనివాస్, జుడియో ఏరియా మేనేజర్ రాజ్ కుమార్, స్టోర్ మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం

**• ఐదుగురికి గాయాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి కత్తిపోట్లు కలకలంరేపాయి. పది రోజులపాటు ప్రశాంతంగా సాగిన దుర్గా నవరాత్రి ఉత్సవాలు గురువారం జరిగిన కత్తిపోట్లతో ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారి తీశాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి సెంటర్ పాయింట్ ఐన పాత బస్టాండ్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. పాత బస్టాండ్ ప్రాంతంలో దుర్గ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారికి పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత దాండియా ఆడారు. దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకున్నట్టుగా తెలుస్తుంది. ఈ క్రమంలో రెండు గ్రూపులకు చెందిన యువకులు అప్పటికే మద్యం మత్తులో ఉన్న వారు ఒకరిపై ఒకరు పరస్పరం దాడి చేసుకున్నారు. కొందరు యువకులు వెంట తెచ్చుకున్న కత్తులతో దాడికి పాల్పడటంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దాడిలో ఐదుగురు యువకులకు మెడ, పొట్ట, వీపు, భాగాలలో గాయాలయ్యాయి, గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు రాహుల్, మని రాజు, మణికంఠ, కిరణ్,బాలాజీలుగా గుర్తించారు. అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మళ్లీ రెండు గ్రూపుల మధ్య గొడవ జరగడంతో పోలీసులు చెదరగొట్టారు. ఈ మేరకు దాడికి పాల్పడేవారిని పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా దాడికి పాల్పడిన వారు నోరు విప్పి నిజా నిజాలు చెప్పితే తప్ప కత్తిపోట్ల సంఘటనకు సంబంధించిన వివరాలు తెలిసి అవకాశం లేదు.

# నూతన గృహప్రవేశం చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**కల్లూరు, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, ఐ అండ్ పి ఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సతీమణి మాధురి దంపతుల ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం స్వగ్రామంలో నూతనంగా నిర్మించిన భవనంలో అశేషంగా తరలివచ్చిన పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు ఎమ్మెల్యేలు సమక్షంలో గురువారం అట్టహాసంగా గృహప్రవేశం చేశారు. నూతన గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు సత్తుపల్లి డాక్టర్ మట్టారాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలంతెలగం వెంకట్రావు, ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యేజారే ఆదినారాయణ,టిజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీవైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, తుంబురు దయాకర్ రెడ్డి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రముఖ రాజకీయ నాయకులు, పొంగులేటి అభిమానులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మంత్రి పొంగులేటికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తన



నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి తుమ్మలతో పాటు ఎమ్మెల్యేలు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసిచైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, దోమ ఆనంద్,స మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్ పద్మ జ్యోతి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, యాస వెంకటేశ్వరరావు, బోల్లం రామారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగారెడ్డి, కిసర శ్రీనివాస్ రెడ్డి, తోట జనార్ధన్, మట్టూరి జనార్ధన్, ఏనుగు సత్యంబాబు, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న జల్సా ఏ సిరతున్ నబి

**• సామూహిక వివాహల కోసం ఏర్పాట్లు పూర్తి**

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** ఈద్గా కమిటీ, మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, ఇస్లాహే ముఆష్ రా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న ఆదివారం దేవరకొండ పట్టణంలోని స్థానిక అఖ్సా మస్జిద్ (చిన్న దర్గా)లో జరిగే 35వ జల్సా ఏ సీరతున్ నబీ సభకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే ఈ యొక్క జల్సాలో సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు. దాదాపు నగరం నుండి మూడు వేల మంది హాజరయ్యే ఈ జల్సాకు స్థానిక అఖ్సా మస్జీద్ (చిన్న దర్గా)లో ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, నల్గొండ, వరంగల్ తదితర ప్రాంతాల నుండి ముఖ్య అతిథులుగా హజ్రత్ మౌలానా మహ్మద్ అబ్దుల్ రహీంబ నయీమ్ సాబ్, హజ్రత్ మౌలానా ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సాబ్, హాఫిజ్ అబ్దుల్ అజీజ్ సాబ్, హజ్రత్ మౌలానా మహ్మద్ ఉమర్ అభిదీన్ ఖాస్మి సాబ్, హజ్రత్ మౌలానా ఎహ్సానోద్దీన్ సాబ్, హజ్రత్ మౌలానా నిజామోద్దీన్ సాబ్, నాజిమ్ జల్సా హజ్రత్ మౌలానా ఖవి సాబ్. ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి సాబ్ ప్రత్యేక ఆహ్వానితులుగా శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ఆయనపై విశ్వసినీయత అదేవిధంగా ప్రపంచశాంతి తదితర అంశాలపై ప్రముఖులు ప్రసంగిస్తారని తెలిపారు.




జల్సాలో పాల్గొంటున్న మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలు జంటలకు సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు, ఈ యొక్క జల్సాకు సహకరిస్తూ చేయూతనందిస్తున్న ప్రతి ఒక్కరికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్, మహ్మద్ షబ్బీర్, ఖాజా మైనొద్దీన్, సభ్యులు మహ్మద్ సలీం, సయ్యద్ దస్తగిర్, జామిన్ అలీ, ఎస్ కె బురాన్, మహ్మద్ షకీల్, యండి ముజీబ్, జాఫర్ ఖాన్, యండి అఫ్రోజ్, సయ్యద్ అజీజ్, ఎస్ కె ఇల్యాస్ బాబా, ఎస్ కె అజ్మత్, హమీద్, యండి నజీర్, ఖైసర్, ఇస్మాయిల్, షఫీఉల్లా, మంజూర్, ఖాలేఖ్, జాకీర్, ఖాజా, బారి తదితరులు పాల్గొన్నారు.


# విపణి

# ఆఖర్లో కొనుగోళ్ల జోరు..

## లాభాల్లో ముగిసిన సూచీలు




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. ఆఖరి గంటలో కొనుగోళ్ల మద్దతుతో వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల సానుకూల ధోరణి, తాజా ఎంపీసీ భేటీలో వడ్డీ రేట్లు స్థిరంగా ఉంచినప్పటికీ.. మున్ముందు తగ్గిస్తామని ఆర్‌బీఐ సంకేతాలు ఇవ్వడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మరోసారి 24,900 స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 80,684.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,983.31) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,649.57- 81,251.99 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 223.86 పాయింట్ల లాభంతో 81,207.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 57.95 పాయింట్ల లాభంతో 24,894.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.49 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,863.37 వద్ద ట్రేడవుతోంది.



## నాలుగు నిమిషాల మీటింగ్ ఉద్యోగం నుంచి తీసేశారు!

**న్యూఢిల్లీ:** కార్పొరేట్ ఉద్యోగాలు నీటిమీద బుడగలాగా మారిపోయాయి. ఎప్పుడు జాబ్ పోతుందో ఎవరూ ఊహించలేకపోతున్నారు. దీనికి కారణం కొన్ని కంపెనీల ప్రవర్తనే. ఇటీవల ఒక కంపెనీ నాలుగు నిముషాల మీటింగ్ తరువాత..లేఆఫ్స్ అంటూ షాక్ ఇచ్చింది. దీనికి సంబంధించిన రెడ్డిట్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అమెరికాకు చెందిన ఒక కంపెనీలో.. రిమోట్‌గా పనిచేస్తున్న ఒక భారతీయ ఉద్యోగి రెడ్డిట్‌లో తనకు ఎదురైన ఆకస్మిక షాకింగ్ లేఆఫ్ అనుభవాన్ని పంచుకున్నారు. ఇది ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారింది. నేను ఉదయం 9 గంటలకు లాగిన్ అయ్యాను. 11 గంటలకు కంపెనీ సీఓఓ భారతదేశానికి చెందిన ఉద్యోగులతో మీటింగ్ స్టార్ట్ చేశారు. ఈ మీటింగ్ కేవలం నాలుగు నిమిషాలు మాత్రమే సాగింది. నాలుగు నిమిషాల మీటింగ్‌లోనే.. ఉద్యోగులను తొలగిస్తున్నట్లు, మీటింగ్ పూర్తైన తరువాత మెయిల్స్ అందుతాయని చెప్పాడు. తొలగింపులు పనితీరుకు సంబంధించినవి కాదని, అంతర్గత పునర్నిర్మాణ ప్రక్రియలో భాగమని ఆయన పేర్కొన్నారు. .

## ఏఐకి వీడియో గేమ్స్ నేర్పడానికి.. ఉద్యోగులను నియమించుకుంటున్న గ్రోక్

**వాషింగ్టన్:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన కృత్రిమ మేధ అంకుర సంస్థ ఎక్స్‌ఏఐ గ్రోక్ ఏఐ చాట్‌బాట్ సేవల్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. గ్రోక్‌కు వీడియో గేమ్‌లపై శిక్షణనివ్వడానికి మస్క్ సంస్థ ఉద్యోగులను నియమించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీడియో గేమ్‌ల కోసం నియమించుకొనే ట్యూటర్‌లు గ్రోక్‌కు గేమ్‌లు రూపొందించడం, కథలను డిజైన్ చేయడం, యూజర్‌ల ఆలోచనా వైఖరి.. అభిరుచులు వంటి విషయాలపై ఎక్స్‌ఏఐ గ్రోక్‌కు శిక్షణనివ్వనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గ్రోక్‌ను టెక్స్ట్‌-ఆధారిత సంభాషణకు మాత్రమే పరిమితం చేయకుండా సృజనాత్మకంగా ఆలోచించి.. ఆకర్షణీయమైన వీడియో గేమ్‌లను రూపొందించగలిగే సామర్థ్యాన్ని పెంచడానికి మస్క్ సంస్థ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## సెప్టెంబర్‌లో టెస్లా జోరు



**ముంబై:** ప్రపంచంలోనే ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లలో వేగంగా ఎదుగుతున్న గ్లోబల్ ఈవీ తయారీదారుల్లో ఒకటైన టెస్లా, విన్‌ఫాస్ట్ ఇటీవలే భారత్‌లోకి ప్రవేశించాయి.గత నెలలో ఈ రెండు దిగ్గజ సంస్థలు తమ తొలి బ్యాచ్ వాహన రిజిస్ట్రేషన్లను నమోదు చేశాయి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వాహన్ పోర్టల్ డేటా ప్రకారం సెప్టెంబర్‌లో దేశవ్యాప్తంగా మొత్తం 60 టెస్లా కార్లు, 6 విన్‌ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్టర్ అయ్యాయి.జులైలో భారతీయ కార్యకలాపాలను ప్రారంభించిన తర్వాత ఈ రెండు కంపెనీలకు ఇది మొదటి అధికారిక బ్యాచ్ రిజిస్ట్రేషన్లు కావడం గమనార్హం. అంతర్జాతీయంగా ఈవీ మార్కెట్‌ను శాసిస్తున్న టెస్లా జులై 15న ముంబైలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించింది. దీని మోడల్ వై ఎస్‌యూవీ ధరలు రియర్-వీల్ డ్రైవ్ వెర్షన్‌కు రూ.59.89 లక్షలు, లాంగ్-రేంజ్ వేరియంట్ రూ.67.89 లక్షల నుంచి ప్రారంభమయ్యాయి. ఇది సుమారు 500 కి.మీ. వరకు రేంజ్‌ను అందిస్తుందని కంపెనీ తెలిపింది.మరోవైపు వియత్నాం ఈవీ తయారీదారు విన్‌ఫాస్ట్ మిడ్-రేంజ్ మార్కెట్‌పై దృష్టి సారించింది. కంపెనీ ప్రీ-బుకింగ్‌లను ప్రారంభించడమే కాకుండా స్థానిక తయారీకి భారీ పెట్టుబడిని ప్రకటించింది. తమిళనాడులోని తూత్తుకుడిలో నెలకొల్పిన విన్‌ఫాస్ట్ అసెంబ్లీ ప్లాంట్ ఆగస్టులో కార్యకలాపాలను మొదలుపెట్టింది. దీని ప్రారంభ సామర్థ్యం ఏటా 50,000 వాహనాలుగా ఉంది. దీనిని 1.5 లక్షల యూనిట్ల వరకు పెంచే అవకాశం ఉంది.

## కారు ధర రూ.రూ.33 లక్షలు.. ట్యాక్స్.. రూ. 6లక్షలు




**ముంబై:** 2025 ఆసియా కప్.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు కింద భారత యువ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మకు 'హవల్ హెచ్9' అనే లగ్జరీ కారు గిఫ్ట్‌గా లభించింది.ఈ కారు ధర సుమారు రూ. 33 లక్షలు అని సమాచారం. క్రికెటర్లు గిఫ్ట్‌గా స్వీకరించే కార్లు, ఇతర విలాసవంతమైన వస్తువులు పూర్తిగా పన్ను రహితం కాదు. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. వాటి విలువపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ కథనంలో క్రికెటర్లు గిఫ్ట్‌గా అందుకునే కార్లపై ఎంత పన్ను చెల్లించాలి.. నియమాలు ఏమిటి అనే విషయాలు తెలుసుకుందాం. భారతదేశంలోని క్రికెటర్లు తరచుగా విలాసవంతమైన గిఫ్ట్‌లు అందుకుంటారు. టోర్నమెంట్ గెలిచినప్పుడు లేదా అత్యుత్తమ ప్రదర్శన కనపరిచినప్పుడు కంపెనీలు, బ్రాండ్లు లేదా పారిశ్రామికవేత్తలు వారికి కార్లు, బైక్‌లు లేదా ఇతర విలాసవంతమైన వస్తువులను గిఫ్ట్‌గా ఇస్తారు. చాలా మంది ఈ గిఫ్ట్‌లు పూర్తిగా ఉచితం అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఎందుకంటే ఆదాయపు పన్ను నియమాలు వీటికి కూడా వర్తిస్తాయి.ఆదాయపు పన్ను చట్టం, 1961 నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి ఒక వస్తువును గిఫ్ట్‌గా స్వీకరిస్తే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే దగ్గరి బంధువు నుంచి.. అంటే వారి తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి లేదా తోబుట్టువుల నుంచి గిఫ్ట్ తీసుకుంటే, దానిపై పన్ను విధించబడదు. కానీ.. అదే గిఫ్ట్ కంపెనీ, బ్రాండ్, వ్యాపారవేత్త నుంచి వస్తే దానిపై పన్ను విధించబడుతుంది.ఇక ట్యాక్స్ విషయానికి వస్తే.. చాలా మంది క్రికెటర్లు ఎక్కువగా సంపాదిస్తారు. కాబట్టి వీరు అత్యధిక పన్ను పరిధి(30 శాతం)లోకి వస్తారు. ఇది కాకుండా సెస్ కూడా యాడ్ అవుతుంది. మొత్తంగా 31.2 శాతం ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. కాబట్టి వీరు తీసుకునే గిఫ్ట్‌కు అదే పన్ను విధించబడుతుంది. ఉదాహరణకు, ఒక క్రికెటర్ రూ. 20 లక్షల విలువైన కారును గిఫ్ట్‌గా అందుకుంటే, అతను ఆ గిఫ్ట్‌పై సుమారు రూ. 6 లక్షల కంటే ఎక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

## సిట్రోయెన్ కొత్త కారు



**ముంబై:** సిట్రోయెన్ ఇండియా.. దేశీయ మార్కెట్లో 'ఎయిర్‌క్రాస్ ఎక్స్' లాంచ్ చేసింది. ఈ కారు ధరలు రూ. 8.29 లక్షల నుంచి ప్రారంభమై రూ. 13.69 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉన్నాయి.కంపెనీ ఈ లేటెస్ట్ మోడల్ కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు త్వరలోనే ప్రారంభమవుతాయి.కొత్త డీప్ ఫారెస్ట్ గ్రీన్ రంగులో కనిపించే ఈ కొత్త సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్ ఎక్స్.. ఎంట్రీ పుష్ స్టార్ట్ బటన్, క్రూయిజ్ కంట్రోల్, స్పీడ్ లిమిటర్, ఆటో ఐఆర్వీఎం, ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, వెంటిలేటెడ్ సీట్లు, 360-డిగ్రీ కెమెరా వంటి వాటితో పాటు 10.25 ఇంచెస్ ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే, 7 ఇంచెస్ డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ కూడా పొందుతుంది.లేటెస్ట్ డిజైన్, ఫీచర్స్ కలిగిన ఈ ఫ్రెంచ్ బ్రాండ్ కారు.. సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ సాధించింది. కాబట్టి ఇందులో ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రియర్ పార్కింగ్ సెన్సార్లు మొదలైన సేఫ్టీ ఫీచర్స్ ఈ కారులో ఉన్నాయి.ఇంజిన్ విషయానికి వస్తే.. కొత్త సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్ ఎక్స్ 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ 1.2-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్ ఉన్నాయి. మొదటి ఇంజిన్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఎంపికను మాత్రమే పొందుతుంది. రెండోది మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో పాటు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.20 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,05,300 (22 క్యారెట్లు) | ₹ 1,14,880 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,53,000

# గ్రీస్‌లో నిరసన గళం

## పని గంటల పెంపుపై ఆందోళనలు.. స్తంభించిన జనజీవనం..




**ఏథెన్స్:** కార్మిక సంఘాల సమ్మెతో గ్రీస్ దేశంలో జనజీవనం స్తంభించిపోయింది. కార్మిక చట్టాల్లో మార్పులు చేసేందుకు గ్రీస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడంతో ఉద్యోగ సంఘాలకు సమ్మెకు పిలుపునిచ్చాయి. పని గంటలను 13కు పెంచడంపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో, దేశవ్యాప్తంగా వేలాది మంది నిరసన కారులు వీధుల్లోకి వచ్చారు. ఈ క్రమంలో రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వివరాల ప్రకారం.. గ్రీస్‌లో ఒక షిఫ్టులో పని గంటలను 13కు పెంచడంపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. గ్రీస్ ప్రభుత్వం ప్రతిపాదించిన కార్మిక చట్ట సవరణల్లో షిఫ్టు పని గంటలను 13కు పెంచడం వంటి ఉన్నాయి. ఈ అదనపు పనిగంటలు వారానికి గరిష్ఠంగా 48 గంటలకు పరిమితి చేయగా, ఏడాదికి 150 గంటలకు మించకూడదని పేర్కొంది. వీటిని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ హక్కులను అణచివేయడమే కాకుండా పని-జీవన సమతుల్యతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహిస్తున్నాయి. ఇందులో భాగంగా కార్మిక సంఘాలు 24 గంటల సమ్మెకు పిలుపునివ్వడంతో దేశవ్యాప్తంగా జనజీవనం స్తంభించింది.ప్రభుత్వ, ప్రైవేటు కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వేలాది మంది నిరసన కారులు వీధుల్లోకి వచ్చారు. దీంతో ఏథెన్స్‌లో టాక్సీ, రైలు సర్వీసులు నిలిచిపోయాయి. ఆయా నగరాల్లో బస్సులు, ట్రామ్, ట్రాలీ సర్వీసులు మాత్రం పరిమిత స్థాయిలో సేవలందించాయి. పాఠశాలలు, కోర్టులు, ఆసుపత్రులు సహా ప్రభుత్వ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఎక్కడికక్కడ రవాణా వ్యవస్థ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉద్యోగ సంఘాల సమ్మెకు చెందిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## భారత్-చైనాల మధ్య నేరుగా విమాన సర్వీసులు!

### ఈ నెల్లోనే ప్రారంభం

**న్యూఢిల్లీ:** కోవిడ్ సంక్షోభం, గల్వాన్ ఉద్రిక్తతలతో బీటు వారిన చైనా, భారత్ బంధానికి భారతీయ విమానాలు మళ్లీ ఆకాశ మార్గాన స్నేహవారధి నిర్మించనున్నాయి.సుమారు ఇరుదేశాల మధ్య ఐదేళ్ల నుంచి ఆగిపోయిన భారత్, చైనా నేరుగా విమానసర్వీసులను అతి త్వరలో పునరుద్ధరించబడనున్నాయి. ఈ నెల చివరి నాటికి ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులు పునరుద్ధరించే అవకాశం ఉంది. ఈ మేరకు భారత్-చైనాల మధ్య సానుకూల వాతావరణంలో చర్చలు కొనసాగుతున్నాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా టారిఫ్‌ల మోత మోగించడంతో విసిగిపోయిన భారత్, చైనాలు మళ్లీ స్నేహగీతాన్ని ఆలపిస్తున్నాయి. అందులో భాగంగానే నేరుగా విమానసర్వీసుల పునర్‌ప్రారంభానికి శ్రీకారం చుట్టబోతున్నాయి. 2020 మేలో తూర్పు లద్దాఖ్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య ఉద్రిక్తతకు బీజం పడింది. జూన్‌లో గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ముష్టిఘాతం, పిడిగుద్దులు, ఘర్షణ కారణంగా ఇరువైపులా జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. దీంతో సరిహద్దు వెంట గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో భారీ ఎత్తున సైన్యాన్ని మోహరించి ఉద్రిక్తతలను మరింత పెంచారు. దీంతో భారత్, చైనా సత్సంబంధాలు అడుగంటాయి. పాస్‌పోర్ట్‌లు, దిగుమతులు, అనుమతులు మొదలు మరెన్నో రంగాల్లో సత్సంబంధానికి బీటలు పడ్డాయి. అయితే ట్రంప్ ఇష్టారీతిన విధించిన దిగుమతి సుంకాల భారంతో ఇబ్బందులు పడుతున్న భారత్, చైనాలు ఉమ్మడిగా ఈ సమస్యను పరిష్కరించుకుందామని భావిస్తున్నాయి. ఇందుకోసం మళ్లీ స్నేహగీతం పాడక తప్పని నెలకొంది.



## కత్తి ఇవ్వలేదని..

### డైరెక్టర్‌ని ఉద్యోగం నుంచి ఊడబీకిన ట్రంప్!

వాషింగ్టన్:అమెరికాలోని ప్రసిద్ధ ఐజెన్‌హవర్ ప్రెసిడెన్షియల్ లైబ్రరీ డైరెక్టర్ జాన్ హెన్రీను ట్రంప్ ప్రభుత్వం హఠాత్తుగా పదవి నుంచి తొలగించింది. ఈ నిర్ణయానికి కారణం..బ్రిటన్ రాజు చార్లెస్‌కు ఓ విలువైన చారిత్రక కత్తిని బహుమతిగా ఇవ్వాలన్న ట్రంప్ ఆదేశాలను ఆయన తిరస్కరించడం. ఈ ఘటన అమెరికా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.1945 నాటి రెండవ ప్రపంచ యుద్ధానికి చెందిన ఆ కత్తిని జాతీయ వారసత్వంగా భావించాల్సినదిగా జాన్ హెన్రీ అభిప్రాయపడ్డారు. 'ఇది ప్రజల ఆస్తి. చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన వస్తువు. దీన్ని బహుమతిగా ఇవ్వడం సరైనది కాదు'అంటూ ఆయన ట్రంప్ విజ్ఞప్తిని తిరస్కరించారు.అయితే, ట్రంప్ పరిపాలనలో ఉన్న ఉన్నతాధికారులు ఈ కత్తిని అమెరికా-బ్రిటన్ మధ్య స్నేహ బంధానికి ప్రతీకగా ఇవ్వాల్సిన బహుమతిగా పేర్కొన్నారు. కత్తి ఇవ్వండి, లేదంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని జాన్ హెన్రీకి హెచ్చరికలు జారీ చేశారు. ఉన్నతాదికారులు ఒత్తిడి చేస్తున్నప్పటికీ.. మ్యూజియంలో ఉన్న కత్తిని ట్రంప్‌కు ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో ట్రంప్ ఆదేశాల మేరకు ఆయన్ను పదవి నుంచి తొలగించారు.ఈ చర్యపై చరిత్రకారులు, మ్యూజియం నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చారిత్రక సంపదను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. ఇది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణిస్తున్నారు. ఈ వివాదంపై ఇప్పటివరకు ట్రంప్ లేదా బ్రిటన్ రాజు చార్లెస్ స్పందించలేదు.

# కెనడాలో థియేటర్ల వద్ద పేలుళ్ల కలకలం..

## • సౌత్ ఇండియన్ సినిమాల ప్రదర్శన నిలిపివేత!




కెనడాలో భారతీయ చిత్రాల ప్రదర్శన నిలిచిపోయింది. పవన్ కల్యాణ్ ఓజీ, రిషబ్ శెట్టి కాంతార చాప్టర్-1తో పాటు పలు చిత్రాల షోలను రద్దు చేసేశారు. ఈ నిర్ణయానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే.. వారం వ్యవధిలో అక్కడి ఓ థియేటర్‌పై జరిగిన కాల్పుల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని సమాచారం. అసలేం జరిగిందంటే.. ఒంటారియో ప్రావిన్సులోని ఓ థియేటర్‌పై గత వారం వ్యవధిలో రెండు దాడులు జరిగాయి. సెప్టెంబర్ 25వ తేదీన వేకువ జామున ముసుగులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు.. థియేటర్ ఎంట్రెన్స్ వద్ద లిక్విడ్‌ను చల్లి చిన్నపాటి పేలుడుకు పాల్పడ్డారు. ఈ ఘటనలో థియేటర్ బయటి భాగం స్వల్పంగా దెబ్బ తింది. అలాగే.. తాజాగా అక్టోబర్ 2వ తేదీన ముసుగులో వచ్చిన ఓ వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడు. అయితే ఈ ఘటనలోనూ అదృష్టవశాత్తూ సిబ్బంది ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనల నేపథ్యంలో.. భారతీయ చిత్రాలు అందునా ప్రత్యేకించి దక్షిణ భారత చిత్రాల ప్రదర్శనే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయని అక్కడి థియేటర్ల నిర్వాహకులు ఓ అంచనాకి వచ్చారు. ఓక్‌విల్లేలోని ఫిల్మ్.సీఏ సినిమాస్ ఓజీ, కాంతార ఏ లెజెండ్ చాప్టర్ 1 చిత్రాల ప్రదర్శనను మాత్రమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఫ్రాంచైజీ సీఈవో జెఫ్ నోల్ కూడా ఓ వీడియో సందేశంలో ఇదే విషయాన్ని పరోక్షంగా ధృవీకరించారు కూడా.ఎక్కడక్కెడంటే.. మరోవైపు అక్కడి ఆన్‌లైన్ బుకింగ్ జాబితాల నుంచి పలు భారతీయ సినిమాలను తొలగించారు. రిచ్‌మండ్ హిల్‌లోని యార్క్ సినిమాస్ కూడా ఫిల్మ్.సీఏ బాటలోనే భారతీయ సినిమాల ప్రదర్శన నిలిపివేసింది. తమ ఉద్యోగులు, ప్రేక్షకుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వాళ్ల నగదును రిఫండ్ చేస్తామని ఒక ప్రకటనలో యార్క్?? సినిమాస్ వెల్లడించింది. గ్రేటర్ టోరంటో ఏరియాలోనూ పలు థియేటర్లు ఇదే తరహా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. బ్రిటిష్ కొలంబియా, అల్బర్టా, క్యూబెక్, మానిటోబా ఇతర ప్రావిన్స్‌లోనూ ఈ అంశంపై చర్చ జరుగుతోంది.ఇదిలా ఉంటే.. ఇది ఖలీస్తానీల పని అయ్యి ఉండొచ్చని సమాచారం. గతంలోనూ ఇదే తరహా దాడులు జరగడమే ఆ అనుమానాలకు కారణంగా తెలుస్తోంది. అయితే హాల్టన్ పోలీసులు మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. దాడులకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న తమను సంప్రదించాలని అక్కడి దర్యాప్తు అధికారులు కోరుతున్నారు.

## సంద్రంలో వ్యక్తి ప్రాణాలు కాపాడిన యాపిల్ వాచ్..



**న్యూఢిల్లీ:** టెక్నాలజీ అనేది చాలామంది పనులను వేగవంతం చేస్తుంది. దాంతోపాటు కొందరి ప్రాణాలు కోల్పోకుండా కాపాడుతుంది. అదెలాగని అనుకుంటున్నారా.. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఓ సంఘటన గురించి తెలియాల్సిందే. ఆ ఘటనలో ధరించగలిగే సాంకేతిక పరిజ్ఞానం మరోసారి ప్రాణాలను రక్షించే సామర్థ్యాన్ని రుజువు చేసింది. పుదుచ్చేరి తీరంలో సంభవించిన స్కూబా డైవింగ్ ప్రమాదంలో యాపిల్ వాచ్ అల్ట్రా ముంబైకి చెందిన 26 ఏళ్ల టెక్కీని ఊహించని విధంగా కాపాడింది.ఈ-కామర్స్ రంగంలో పనిచేస్తున్న, స్కూబా డైవింగ్‌పై ఆసక్తి ఉన్న క్షితిజ్(26) అనే వ్యక్తి ఇటీవల బంగాళాఖాతంలో డైవింగ్ కోసం వెళ్లాడు. తన కోచ్‌తో కలిసి సముద్రంలో సుమారు 36 మీటర్ల లోతుకు చేరుకున్నాడు. ఒక్కసారిగా సంద్రంలో పరిస్థితులు ప్రతికూలంగా మారాయి. అది గమనించిన క్షితిజ్ పైకి రావాలని నిర్ణయించుకున్నాడు. కానీ డైవింగ్ కిట్‌లో ముఖ్యమైన భాగంగా ఉన్న అతని వెయిట్ బెల్ట్ వదులైంది. దాంతో కంగారుపడి మరింత వేగంగా పైకి రావడానికి ప్రయత్నించాడు. నీటి అడుగున ఒత్తిడి మార్పుల కారణంగా డైవర్లు వేగంగా ఆరోహణ దిశగా లోతు నుంచి పైకి వచ్చే క్రమంలో ఒక్కోసారి ప్రాణాలు కోల్పోవచ్చు. ఇది ఊపిరితిత్తుల ఓవర్ ఎక్స్‌పాన్షన్ ఇంజురీలకు దారితీస్తుంది. అదేమీ లెక్క చేయకుండా వేగంగా పైకి రావడానికి క్షితిజ్ ప్రయత్నించాడు. అప్పటికే అతడు సాహసోపేత క్రీడల కోసం రూపొందించిన యాపిల్ వాచ్ అల్ట్రాను ధరించాడు. అతను వేగంగా పైకి వెళుతుండగా వాచ్‌లోని సెన్సార్లు ఉపరితలం నుంచి లోతు, తన వేగాన్ని పరిగణించి అసాధారణ మార్పును గుర్తించాయి. వాచ్ స్క్రీన్‌పై తక్షణమే ఒక హెచ్చరిక కనిపించింది. 'నెమ్మదిగా ఉండండి. మీరు చాలా వేగంగా వెళ్తున్నారు' అని మేసేజ్ రూపంలో వచ్చింది.అయినప్పటికీ క్షితిజ్ పట్టించుకోకుండా వేగంగా వెళుతున్నాడు. ఈ కీలక సమయంలో అత్యవసర పరిస్థితుల కోసం రూపొందించిన వాచ్ అల్ట్రా ఆటోమేటిక్ ఎమర్జెన్సీ సైరన్ మోగించింది. దాని శబ్దం సముద్రంలో గందరగోళ వాతావరణంలో కూడా స్పష్టంగా వినిపించేలా ఉండడంతో ముందు వెళ్తున్న కోచ్ ఆ శబ్దం విని తన వద్దకు వచ్చాడు. కోచ్ జోక్యం చేసుకుని క్షితిజ్ పరిస్థితిని నియంత్రించాడు. సురక్షితంగా పైకి వచ్చేందుకు తోడ్పాటు అందించాడు. 'ఆ వాచ్‌లో సైరన్ ఫీచర్ ఉందని కూడా నాకు తెలియదు' అని క్షితిజ్ అంగీకరించాడు. 'ఇది నా ప్రాణాలను కాపాడింది' అని చెప్పుకొచ్చాడు.

# స్థానిక 'పోరు'లో విజయం కోసం



## జిల్లాలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు

- కీలకం కానున్న స్థానిక అభ్యర్థులు
- అభ్యర్థుల ఎంపికపై పార్టీల గురి
- స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లాలో నెలకొన్న పరిణామాలపై"జనంసాక్షి" ప్రత్యేక కథనం

*స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. స్థానిక అభ్యర్థులే కీలకం కానున్న ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహ ప్రతి ఊహలతో ముందుకు వెళ్తున్నాయి. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో "జనంసాక్షి"ప్రత్యేక కథనం.*

**రాజన్న సిరిసిల్లబ్యూరో. అక్టోబర్ 3.(జనంసాక్షి) :** రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నది. సుదీర్ఘకాలం ఏ ఎన్నికలు వచ్చిన రాజకీయంగా ఆధిపత్యాన్ని చాటుకున్న బిఆర్ఎస్, స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులే శక్తిగా ఉండేది. ప్రస్తుతం ఉన్న పరిణామాలు బిఆర్ఎస్ పార్టీకి సానుకూలంగా లేకపోవడం స్థానిక అభ్యర్థుల ఎన్నికపై ఆ పార్టీ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. జిల్లాలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల పరిధిలో 12 జెడ్పిటిసి స్థానాలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. తమ ఆధిపత్యం చాటుకున నేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా వ్యూహాత్మకంగానే వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

**తొలి విడతలో..**

తొలి విడతలో.. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని 65 ఎంపీటీసీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట్, ఇల్లంతకుంట మండలాల్లోని ఎంపిటీసీ జడ్పిటిసి స్థానాలు ఎన్నికలు జరగనున్నాయి. రెండో విడతలో సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని గంభీరావుపేట్, ఎల్లారెడ్డిపేట్, వీర్నపల్లి, ముస్తాబాద్, పరిధిలోని 58 స్థానాలలో ఎన్నికలు జరగనున్నాయి.

గతంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ పరిధిలో జడ్పిటిసిలుగా బిఆర్ఎస్ ఆధిపత్యం లోనే కొనసాగిన విషయం తెలిసిందే. అత్యధికంగా జిల్లాలో జెడ్పిటిసి ,ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీదే. తిరిగి గత చరిత్రను పునరావృతం చేసేందుకు బిఆర్ఎస్ తన ప్రయత్నాలను ముమ్మురం చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం జిల్లాలో బిఆర్ఎస్ కు ప్రతికూల పరిస్థితులే ఉన్నాయన్నది రాజకీయ పరిశీలకుల అంచనా. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు వ్యూహ ప్రతి వ్యూహలతో గెలిచే స్థానిక అభ్యర్థుల కోసం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీ సైతం స్థానిక ఎన్నికల్లో తన వ్యూహాలతో ప్రజలను తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

కొంతకాలం స్తబ్దంగా ఉన్న జిల్లాలో ప్రస్తుతం రాజకీయ వాతావరణం వేడెక్కినట్లే కనిపిస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ పార్టీలతో పాటు సిపిఐ పార్టీ కూడా స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ ఖాతాను తెరిచేందుకు తీవ్రంగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలకన్నా స్థానిక అభ్యర్థులే కీలకం కానున్న నేపథ్యంలో ఆయా కేంద్రాల నుంచి గెలుపు ఓటములను ప్రభావితం చేయగల అభ్యర్థుల కోసం పార్టీలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో గెలుపొందే అభ్యర్థుల కోసం రాజకీయ పార్టీలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోనే రాజకీయంగా ప్రభావితం చేయగల రాజన్న సిరిసిల్ల జిల్లాలో "స్థానిక " కైవాసం కోసం రాజకీయ పార్టీలు, ఆయా పార్టీలకు సంబంధించిన గెలుపు అవకాశాలపై విస్తృతంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో ఏ జెండా ఎగురుతుందో వేచి చూడవలసి ఉంది.

### అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు స్థానిక సంస్థల

# ఎన్నికల్లో పోటీ చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :** పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా లోని నాలుగు అసెంబ్లీల వారిగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ సూచించారు. ఒక వేళ రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను, నరేంద్ర మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి బీజేపీని బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.



## గుర్తు తెలియని జంతువు దాడిలో 9 గొర్రెల మృతి

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గాజులపల్లె, గ్రామంలో గంగుల కనకయ్య, అను గొర్ల రైతు గొర్ల మందపై అర్ధరాత్రి గుర్తుతెలియని జంతువు గొర్ల మందపై దాడి చేయడంతో 9 గొర్రె పిల్లల పీకలు కొరికేసి చంపి వేయడం జరిగినది. ఆ గొర్రెల కాపరి నీరు పేద కుటుంబం నీకి చెందినవడు తనకి ఉన్న 50 గోర్లతో తన కుటుంబన్ని పోసిస్తు జీవనం గడిపే వాడు తను బ్రతికేదే గొర్రె పిల్లలు పెద్దయ్యాక వాటిని తన కుటుంబం అవసరంకు అమ్ముకునే వాడు. ఇప్పుడు వాటినే గుర్తు తెలియని జంతువు చంపే యటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కావున ప్రభుత్వం తన కుటుంబన్ని ఆదుకొని, ఆర్థిక సహాయం చేయాలనీ ఆవేదన వ్యక్తం చేశాడు.

## విరోచిత పోరాటాలతో అకాడ ప్రదర్శన

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక హనుమాన్‌నగర్‌లో జై భారత్ హనుమాన్ అకాడ వస్తాద్ మచ్చ శంకర్ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాల నుండి అకాడ నిర్వహిస్తున్నారు.ఈ ప్రాచీన కలను కనుమరుగు కాకుండా కాపాడుతున్నారు.ఆసక్తిగా ఉన్నవారికి అకాడ ప్రదర్శన నేర్పిస్తున్నారు.ఈ కల ప్రదర్శన ఆత్మరక్షణకు ఉపయోగపడుతుంది.ఈ మధ్యకాలంలో మహిళలపై జరుగుతున్న దాడులు, మహిళల ఆత్మరక్షణకు ఈ అకాడ నేర్పించడం జరుగుతుంది.మాకు సహకరిస్తున్న అన్ని పార్టీల నాయకులు..రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్, మున్సిపల్ అధికారులు, సింగరేణి అధికారులు, పోలీస్ శాఖ, సింగరేణి ట్రేడ్ యూనియన్ నాయకులు, సింగరేణి ఉద్యోగులు,ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ప్రతి సంవత్సరం విజయదశమి సందర్భంగా ఊరేగింపుగా ప్రధాన చౌరస్తాలో



ఆకర్షణగా ఈ అకాడను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్య, 70 మంది మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీ-రామగుండంలో దసరా వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి :** సాంస్కృతిక..సంప్రదాయం..ఐక్యత స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఎన్టీపీసీ-రామగుండం టౌన్‌షిప్‌లోని లలితకళా ప్రస్థానంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. చందన్ కుమార్ సమంత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకాగా, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత గౌరవ అతిథిగా హాజరయ్యారు.వేడుకల ప్రారంభాన్ని సూచిస్తూ దీపం వెలిగించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.సభను ఉద్దేశించి ఆర్ఈడీ చందన్‌కుమార్ సమంత మాట్లాడుతూ 'రామా యణం మనకు శక్తివంతమైన సందేశాన్ని ఇస్తుందన్నారు. చెడు ఎల్లప్పుడూ సత్యం ముందు ఓడిపో తుందన్నారు. ఆ తర్వాత ప్రేక్షకులు రాముడి ఇతిహాస కథను అందంగా చిత్రీకరించిన రామ కథ (యక్షగానం) మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనను తిలకించారు.చెడుపై మంచి శాశ్వత విజయాన్ని సూచించే రావణుడి గొప్ప దహనం ఈ వేడుకలో ముఖ్యాంశం. రామగుండం జోన్‌లలోని అన్ని నియర్స్, యూనియన్ సభ్యులు, ఎన్టీపీసీ అధికారులు,పెద్ద సంఖ్యలో పట్టణ నివాసితులు ఈ వేడుకల లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి.



## టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :** టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా తాజా మాజీ కౌన్సి లర్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు, గాంధీ మహాత్ముడని, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని తాజా మాజీ కౌన్సిలర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు,



పంపరి శ్రీనివాస్, శంకర్‌రావు, చాట్ల వంశీ, మామిడ్ల రమేష్, బల్ల శ్రీనివాస్, ఆబిద్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# 5న ఆలాయ్.. బలాయ్

### సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ వెంకటరమణ

**గోదావరిఖని, జనంసాక్షి :** ఈ నెల 5న (ఆదివారం)అలాయ్..బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సామాజిక ఐక్యవైదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 13 సంవత్సరాలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వివిధ సామాజిక వర్గాలను ఒకతాటిపైకి తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని, వైశమ్యాలు మరచి ఆత్మీయ సోదర భావంతో అందరమూ ఒకటే అనే భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించ టానికి ఈ అలాయ్..బలాయ్ దోహదపడుతుందని అన్నారు. వ్యక్తి సంస్కరణ సామాజిక పరివర్తనకు మూలమని, వాల్మీకి మహర్షి బోయకులానికి చెందిన వాడని పరివర్తన ద్వారా మారడం జరిగిందన్నారు. తద్వారా రామాయణం అనే మహాకావ్యాన్ని సమాజానికి అందించిన మహనీయుడు అయ్యాడని, అదేవిధంగా భారత చరిత్రలో భక్త కబీర్‌దాస్, భక్తతుకారం, బసవప్ప, సంత్‌రవిదాస్, స్వామివివేకానంద, జ్యోతిరావుపూలే, అంబేద్కర్, బాబుజగ్జీ వన్‌రామ్, డాక్టర్ హెడ్గేవార్ లాంటివారు ఎందరో తాము ఎంచుకున్న మాధ్యముల ద్వారా సమాజంలో వ్యక్తుల సంస్కరణకు ఎనలేని కృషి సల్పినార ని వెంకటరమణ పేర్కొన్నారు.అలాయ్ బలాయి ఆహ్వాన సమితి అధ్యక్షులు బండారి రాజమల్లు మాట్లాడుతూ 50 కుల సంఘాల ప్రతినిధులు దాదాపు



500 మంది ఆదివారం సిరి ఫంక్షన్ హాల్ లో జరిగే అలాయ్..బలాయ్ కార్యక్రమానికి హాజరుకానున్నట్టు తెలిపారు.తెలంగాణ వంటకాలు ఈ కార్యక్రమంలో అందించనున్నామని పేర్కొన్నారు.

అలాయ్ బలాయ్ కార్యక్రమం ముఖ్యఅతిథులుగా షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదం, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.విలేకరుల సమావేశంలో వివిధ సామాజిక వర్గాల అధ్యక్షులు సబ్బు మల్లయ్య, రాంటెంకి శ్రీనివాస్,రెడ్డి భాస్కర్,దుబాసి బొందయ్య, నంది నగేష్, బూర్ల దామోదర్, ఆర్ఎస్ మూర్తి, మాటేటి సతీష్, బొద్దుల వేణు పాల్గొన్నారు.



## విజయదశమిని పురస్కరించుకొని జమ్మి చెట్టుకు పూజలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** విజయదశమిని పురస్కరించుకొని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్, ఈవో ఆధ్వర్యంలో గురువారం జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం లో వేద పండితులు కేదార్నాథ్ శర్మ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు, ఈవో శ్రీధర్ రావు మాట్లాడుతూ కామారెడ్డి పంచముఖి హనుమాన్ కాలనీ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేద పండితులు కేదార్నాథ్ శర్మ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఆలయానికి బాలాజీ జ్యువెలర్స్ శ్రీనివాస్ రెండు హుండీలను, కస్తూరి శ్రీనివాస్ రెండు హుండీలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ దాసోజు, బొట్టు శ్రీనివాస్, చారి, శంకరయ్య, భీమ్ రాజు, గంగా మణి, ఆలయ అర్చకులు శ్రీనివాస ప్రసాద్, భీమ్‌సేన్, రవిశర్మ, రంజిత్ పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 03 (జనంసాక్షి):** కరీంనగర్ లో శుక్రవారం రోజు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ...ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన గౌడ మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించాలని తీర్మానించ డం జరిగిందని తెలిపారు. ఈ గోపా ప్రతిభా పురస్కారాలకు పదవ తరగతిలో 550 మార్కులు, ఆ పైన సాధించిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 950 మార్కులు, ఆపైన సాధించిన విద్యార్థులు అర్హులని సంఘం బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గౌడ ఆఫీశియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యాల యం ఇంటి.నంబర్. 7-2-201/1 మంకమ్మ తోట, కరీంనగర్ లో 2025 అక్టోబర్ 15 లోపు నేరుగా వారి పేరు నమోదు చేసుకోవచ్చని లేదా పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపవచ్చు అని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్లు 9440536456, 9989455524, 7702228738



సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం గౌడ్, కోశాధికారి పరకాల మురళి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, గౌరవ సలహాదారులు పార్వతి నర్సయ్య గౌడ్, నేరెళ్ల అంకూస్ గౌడ్, జిల్లా బాధ్యులు దూలం తిరుపతి గౌడ్, నేరెళ్ల నాగయ్య గౌడ్, కోడూరి అనిల్ గౌడ్, గుండ మల్లయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దూలం అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి ప్రతిపనిలో విజయం కలగాలి ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :** ప్రజలందరికీ ప్రతి పనిలో విజయం కలగాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఆయుధ పూజలో పాల్గొన్నారు. పోలీసు సాయుధ భాండాగారం లో ప్రత్యేక పూజలు గాలిలోకి కాల్పులు జరిపి విజయదశమి వేడుకలను ఘనంగా జరపడం జరిగింది.ఆయుధ భాండాగారంలోని ఆయుధాలకు, పోలీసు వాహనాలకు ఇతర యంత్రాలకు జిల్లా ఎస్పీ పూజలచేశారు.జిల్లా ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ప్రజలందరూ వారు చేస్తున్న ప్రతిపనిలో విజయవంతం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయుధ పూజలో పాల్గొన్నారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని సాయుధ భాండాగారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాల్లోకి కాల్పులు జరిపి విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మీడియా వారికి అదేవిధంగా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణం



లో విజయదశమి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లాలో శాంతి భద్రతల కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాసరావు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రిజర్వేషన్లను ప్రకటించడంతో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు ఆశావహులు కోటి నుంచి రెండు కోట్ల రూపాయలు వరకు ఖర్చు పెట్టడానికి కూడా సిద్ధమవుతున్నారు.*



# స్థానిక 'పోరు'లో రియల్ వ్యాపారులు

### కోటి ఖర్చయినా పోటీకి సై అంటున్న పోటీదారులు

**మహేశ్వరం,అక్టోబర్ 3 (జనంసాక్షి):** మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రిజర్వేషన్లను ప్రకటించ డంతో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు ఆశావహులు కోటి నుంచి రెండు కోట్ల రూపాయలు వరకు ఖర్చు పెట్టడానికి కూడా సిద్ధమవుతున్నారు. మరి కొంతమంది ఆశావహులు ఈ నెల 8 తేదీన హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే మహేశ్వ రం నియోజకవర్గంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతుంది. మహేశ్వరం, కందుకూరు మండలాలలో బహుళ స్థాయి కంపెనీలు,వెంచర్లు,విల్లాలు భారీ సంఖ్యలో వెలుస్తున్నాయి. మరోప్రక్క మహేశ్వరం,కందుకూరు మండలాలు హైదరాబాద్,ఔటర్ రింగు రోడ్డుకు కూతవేట దూరంలో ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలు అన్నచందంగా నడు స్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధమవుతు న్నారు. మహేశ్వరం మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు, 30 గ్రామ పంచాయతీలకు (సర్పంచ్), కందుకూరు మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు, 35 గ్రామ పంచాయతీలకు (సర్పంచ్) ఎన్నికలు జరగనున్నా యి. మహేశ్వరం మండలంలోని అమీర్ పేట్,నాగారం,మన్సాన్ పల్లి, తుమ్మలూరు, గట్టుపల్లి మాణిక్యమ్మగూడ, కోళ్ల పడకల్, సుభాన్ పూర్, కల్వకోల్ గ్రామాలలో, మండలంలోని పలు గ్రామాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు స్థానిక సంస్థల ఎన్నికలల్లో పోటీ చేయడానికి సన్నద్ధమవుతు న్నారు. కందుకూరు మండలంలోని నేదునూరు, లేమూరు, రాచులూరు, గూడూరు, మీర్కాన్ పేట్, జైత్వారం, పులిమామిడి,ముచ్చర్ల,ఆకులమైలారం గ్రామాలలో, మండలంలోని పలు గ్రామాలలో ఎంపీటీసీ, సర్పంచ్ పదవులకు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక కోటి నుంచి రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టీ తీరుతారాని ఆయా పార్టీల కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికే గ్రామాలలోని యువతను ఆకట్టుకునేందుకు ప్రత్యేక విందులు ఏర్పాటు చేస్తున్నారు.మరో ప్రక్క కుల సంఘాలతో చర్చలు జరుపుతున్నారు.

**పైరవీల కోసమే పోటీ**

ఒకప్పుడు ప్రజా సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చేవారు. నేడు రాజకీయ నాయకులు పైరవీల కోసమే రాజకీయాలల్లోకి వస్తున్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా ఉండటంతో ఎంపీటీసీ, సర్పంచ్ పదవులను అడ్డం పెట్టుకొని ఏదైనా రియల్ ఎస్టేట్ వ్యాపారం,ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా పైరవీలు చేసుకోవడానికే పోటీ చేస్తున్నారాన్ని పలువురు ఆరోపిస్తున్నారు.మరికొంత మంది ఆశావహులు తమకు ఎటువంటి లాభం కోసం కాకుండా ప్రజా సేవ చేయడానికి ముందుకు వస్తున్నారంటున్నారు.

# మహాత్మా గాంధీ నేటి యువతకు ఆదర్శప్రాయుడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :**
మహాత్మగాంధీ నేటి యువతకు ఆదర్శప్రాయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ అన్నారు.మహాత్మా గాంధీని చెడుగ చూపించే ఆర్ఎస్ఎస్ ప్రచారాన్ని ఖండించాలని, అన్నారు.అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి గాంధీ గంజ్ లో ఉన్న విగ్రహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన అనేకమంది స్వాతంత్ర సమరయోధుల తో పాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన తన పద్ధతిలో సత్యాగ్రహ దీక్షలో అహింసా మార్గం క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పోరాటాలతో బ్రిటిష్ వారిపై దేశ ప్రజలందరూ ఉద్యమాన్ని నడిపే టట్లుగా ప్రజలను ఉత్తేజపరిచి దేశానికి స్వాతంత్రం రావడానికి ముఖ్య పౌరులకు అప్పోసించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.

కానీ నిన్ననే వందరోజుల పండగ జరుపుకున్న ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు మహాత్మా గాంధీ హంతకుడిని దేవుడిలాగా గాంధీ గారిని దేశద్రోహి లాగా చిత్రించే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో ఎన్నడూ పాల్గొనని ఆర్ఎస్ఎస్ పాల్గొనకూడదని హుకుం జారీ చేసిన వారి నాయకత్వం అలాగే స్వాతంత్ర పోరాటంలో అనుకోకుండా అరెస్టయి జైలుకెళ్లిన సావర్కర్ బ్రిటిష్ వారికి క్షమాభిక్ష ఉత్తరం రాసి వారిచ్చే పెన్షన్ డబ్బులు తీసుకొని బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా నడవడం అనేది చరిత్ర సత్యం అని తెలిపారు. అలాగే ప్రస్తుత



కేంద్ర ప్రభుత్వం మన ప్రధాని మోదీ ఒకవైపు గాంధీ మహాత్మునికి నివాళులర్పిస్తూనే మరోవైపు గాంధీ హంతకుడైన గాడ్సే కు గుడి కట్టి మొక్కడమనేది రెండు నాలుకల ధోరణి అని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మహాత్మా గాంధీని కించపరుస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి ఐటి సెల్ విభాగాన్ని గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్ ను ఏ విధంగా నిషేధించారో అలాగే నిషేధించాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా యువత ఏదైతే గాంధీ మహాత్మా పై జరుగుతున్న చెడు ప్రచారాన్ని నమ్మకూడదని చెడు ప్రచారం చేసే వారెవరైతే ఉన్నారో వాళ్లు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని అన్నారు. మహాత్ముడు చూపిన అహింస మార్గం పోరాట మార్గం ఏదైతే ఉందో దాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యం, శ్రీనివాస్, అరుణ్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

**అల్వాల్, అక్టోబర్ 3 (జనంసాక్షి):**
అల్వాల్ ప్రజల దీర్ఘకాల స్వప్నం సాకారమైంది. వర్షాకాలం వస్తే గుంటలతో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న హైటెన్షన్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం లభించింది. విబిఆర్ గార్డెన్ నుండి ఎస్.ఎన్.రెడ్డి కాలనీ శివాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 4.5 కోట్లు మంజూరు చేసింది. ఈ రోడ్డు పూర్తయ్యే సరికి అల్వాల్-కొంపల్లి మార్గానికి కొత్త ఊపిరి పోసి, అనేక కాలనీల ప్రజలకు ఉపశమనం కలిగించనుంది. సిటిజన్ కాలనీ, మంజీరా కాలనీ, అల్వాల్ హిల్స్, హెచ్ఎంటీ కాలనీ, పంచశీల్ ఎన్క్లేవ్, రెసిడెన్సీ కాలనీ, మంగాపురం కాలనీ వంటి ప్రాంతాలకు ఈ రోడ్డుతో ప్రత్యక్ష లాభం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజల వినతిని పరిగణనలోకి తీసుకుని మాజీ ఎమ్మెల్యే, మల్కాజిగిరి కాంగ్రెస్ ఇన్ఛార్జి మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చొరవతో స్టాండింగ్ కమిటీ ఆమోదం పొందింది. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ ప్రారంభమై, త్వరలోనే పనులు మొదలవనున్నాయి. ఈ సందర్భంగా అల్వాల్‌లో



ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ అధ్యక్షులు హనుమంతరావు మరియు జితేందర్ నాథ్‌లను ఘనంగా సన్మానించారు. సమావేశంలో సిటిజన్ కాలనీ అధ్యక్షుడు ప్రసన్న, మంజీరా కాలనీ రాజ్‌కుమార్, హెచ్ఎంటీ కాలనీ శ్రీధర్‌రావు, పంచశీల్ ఎన్క్లేవ్ రాజేశ్ అగర్వాల్, రెసిడెన్సీ కాలనీ శ్రీనివాసరెడ్డి, మంగాపురం కాలనీ రాకేష్‌రావు, అల్వాల్ హిల్స్ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో మహాత్మాగాంధీ.. లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి

**గోదావరిఖని, జనంసాక్షి :**
జాతిపిత మహాత్మగాంధీ..మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి సందర్బంగా స్థానిక ప్రధాన చౌరస్తాలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్‌రాజ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాజీ ఫ్లోర్‌లీడర్ మహంకాళి స్వామి హాజరై గాంధీ విగ్రహనికి, శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహంకాళి స్వామి మాట్లాడుతూ సత్యం,అహింసా మార్గాల ద్వారానే భారత దేశానికి స్వాతంత్ర్యమును తీసుకొచ్చారని,వారి అడుగు జాడల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడవాలన్నారు.అదేవిధంగా భారతదేశపు రెండవ ప్రధాన మంత్రి వినయసంపన్నుడు.. మహానాయకుడు లాల్‌బహాదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరించుకుంటున్నామన్నారు.శాస్త్రి తీసుకున్న చారిత్రక నిర్ణయాలలో ముఖ్యంగా 'జై జవాన్-జై కిసాన్' నినాదమన్నారు.సైనికులు, రైతుల పట్ల ఆయన చూపిన గౌరవం దేశాన్ని ఒకేతాటిపైకి తీసుకువచ్చిందని, భద్రతకూ, ఆహారోత్పత్తికీ సమాన



ప్రాముఖ్యత ఇచ్చారని,పాకిస్తాన్ దాడి చేసిన సమయంలో దేశానికి ధైర్యం ఇచ్చి, భారత సైన్యాన్ని విజయతీరాలకు చేర్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, నాయకులు ఇండ్ల ఓదెలు, కుడిదెల శివ, బంగారి శ్రీనివాస్, నారాయణ, శ్రీధర్, సందీప్, వరుణ్, దినేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కోకు

# 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు..
- 10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం..
- నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ ఎండీ ఎం.గోవిందరావు, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడంగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్‌కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్



కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్‌కో ఎండీ ఎం.గోవింద రావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవ నుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమ్మెంట్) బి.వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ విజయం

### అభినందించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్

**రామగుండం, జనంసాక్షి :** ఇటీవలే జరిగిన ఎన్టీపీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎమ్మెస్) విజయకేతనం ఎగురవేసింది.ఈ విజయాన్ని పురస్కరించుకొని, బీఎమ్మెస్ యూని యన్ నాయకుల బృందం బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణితో కలిసి కరీంనగర్ మహాశక్తి ఆలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ యూనియన్ నాయకులకి శుభాకాంక్షలు తెలిపారు. 'కార్మికుల హక్కుల పరిరక్షణలో, అభివృద్ధి కార్యక్రమాల సాధనలో బీఎమ్మెస్ ముందుండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాగర్, రాజు, అధ్యక్షులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి చల్లా సత్యనారాయణరెడ్డి, పొగుల స్వామి, బుర్ర శ్రీనివాస్, శ్రీకాంత్, వేముల రాములు, కందుల సత్తయ్య, బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి చల్ల శోభారెడ్డి పాల్గొన్నారు.



# ఉప్పల్‌లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

- పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు
- భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు
- రాత్రి 11 దాటిన కథలని జనం
- ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్





**ఉప్పల్ అక్టోబర్ 03 (జనం సాక్షి):** ఉప్పల్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు సందడిగా జరిగాయి.ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి నర్సిరెడ్డి, తదితరులు విచ్చేశారు.ఈ సందర్భంగా జమ్మి పూజ,రావణ దహనం తదితర కార్యక్రమాలు అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పెద్దలు, ప్రముఖులు దుబ్బ నరసింహారెడ్డి, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, సల్ల రాజిరెడ్డి, పాశికంటి నాగరాజు, బజార్ జగన్నాథ్ గౌడ్, బాకారం లక్ష్మణ్, బోపనపల్లి సుధాకర్ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, ఈగ అంజయ్య బొమ్మగోని దాస్ గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# శోభాయాత్రలో పాల్గొన్న జిల్లా పోలీస్ కమిషనర్

**బోధన్, అక్టోబర్ 3 ( జనంసాక్షి ) :** బోధన్ లో శుక్రవారం జరిగిన దేవి నిమజ్జన శోభాయాత్రలో జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ మేరకు శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు మారుతి మందిరం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజు సీపీకి ఆశీర్వచనాలతో సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండేడి శంకర్, విద్యుత్ శాఖ ఏఈ ఎన్ కృష్ణ, హరికాంత్ చారి, ఏసిపి శ్రీనివాస్, బోధన్ టౌన్ సిఐ వెంకట నారాయణ, గుమ్మల శంకర్ రెడ్డి, బీర్కూరు బుజ్జి, బోదు శేఖర్ భక్తులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం గాంధీజీ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ త్యాగం అపారమైనది. ఆయన అహింస, సత్యం, సామరస్య తత్వాలు నేటి తరానికీ మార్గదర్శకాలు. మనమంతా గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజంలో శాంతి, ఐకమత్యం మరింత బలపడుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాసరావు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా దసరా ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనంసాక్షి) :**
తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 11వ రోజు విశిష్టమైన పూజలు నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి (పాలవెల్లి) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం,శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,శ్రీ రాజ రాజేశ్వరి దేవికి మహాభ్యగనం, చతుషష్టి ఉపచార పూజలు ఆలయ అర్చకులు, పరివార దేవతార్చనలు వేదమంత్రాలతో గావించారు.అనంతరం ఆయుధపూజను నిర్వహించారు. అమ్మవారు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మహిషాసురుడు అనే రాక్షసుని వధించిన తర్వాత ఆయుధాలకు పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. సాయంత్రం అంబారి సేవపై పట్టణ పురవీధుల గుండా స్వామి వారు ఊరేగారు.రంగు రంగుల పూలతో అలంకరించిన అంబారి పెద్ద సేవ వాహనంపై శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి, పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయం నుండి జమ్మిచెట్టు వరకు శమీ యాత్రను నిర్వహించారు.స్వామి అమ్మవార్లకు మహిళలు



మంగళారతులతో స్వాగతం పలికారు.జమ్మి చెట్టు వద్ద మూడు ప్రదక్షిణలు చేసిన తర్వాత అపరాజిత పూజను అర్చకులు నిర్వహించారు.శమీ యాత్రలో ఆలయ ఈవో రమాదేవి,అధికారులు, అర్చకులు,పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి పూజతో గత 11 రోజులుగా జరుగుతున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి.



## దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మాల్యాలపల్లిలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఎమ్మెల్లే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు,కమిటీ సభ్యులు, నాయకులు, పలువురు విశేషంగా పాల్గొన్నారు. దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా అంతర్గాం మండలంలోని ఆకనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మాతను రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి-ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.ఆకనపల్లితో పాటు ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని.ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకుంటున్నానన్నారు. ఆమె వెంట గ్రామస్తులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# బుద్ధుని మార్గంలో అశోక విజయదశమి ఉత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (జనం సాక్షి) :**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ దేశంలో మూలనివాసుల పండుగ సమత, న్యాయత బంధుత అంశాలతో బుద్ధుని మార్గంలో అశోక విజయదశమి త్సవాలను. అంబేద్కర్ యువజన సంఘం, బామ్ సేఫ్, భారత్ ముక్తి మోర్చ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. సామ్రాట్ అశోక చక్రవర్తి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోకు పూల మాలలు వేసి అందరు పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలై బలై చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం ప్రముఖులు మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 261 సంవత్సరంలో సామ్రాట్ అశోక చక్రవర్తి కళింగ యుద్ధం తరువాత అక్కడ జరిగిన మారణ హెూమాన్ని గ్రహించి బౌద్ధమత గురువు ఉపగుప్తుని సలహా మేరకు బౌద్ధ మతాన్ని స్వీకరించి బుద్ధుని ఆచార సంప్రదాయాల ప్రకారం ,శాంతి, సత్యము హింస సమత ,న్యాయత, బందుత, అనే అంశాల వైపు వెళ్లాలని నిర్ణయించుకుని విజయదశమి దసరా నుంచి ఆయుధాన్ని వదిలేసి తనలో ఉన్న చెడు లక్షణాలు కామం, క్రోధం, ఈర్ష, ద్వేశం ,పగ ఇలాంటి చెడు లక్షణాలు వదిలిన రోజు అంటే చెడును జయించి మంచిని పొందుకున్న రోజు కాబట్టి దీనిని విజయదశమిగా జరుపుకోవాలని తన రాజ్యాంలో ప్రజలందరికీ పిలుపునిచ్చి అప్పటినుంచి విజయదశమిని పొందగలరు



భారతదేశంలోని ప్రజలందరూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జరుపుకుంటున్నారు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు దుభాసి నరేందర్ ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధరాములు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తల్ల గంగారం, గౌరవాధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య, బామ్ సెఫ్ జిల్లా అధ్యక్షులు గడసాయి గౌతమ్, కోశాధికారి ఏసురత్నం, డి టి యు జిల్లా అధ్యక్షులు ఎల్ల గారి శంకర్ ,డి టి యు రాష్ట్ర కార్యదర్శి అశోక్, మైనార్టీ నాయకులు హజి గారు, నాయకులు పత్రీజీ ధ్యాన కేంద్ర జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ,కిరణ్ ,ప్రదీప్, రాజు, బాలయ్య సిద్ధ రాములు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా

# గుంజపడుగు హరిప్రసాద్ నియామకం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 03 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేయడం జరిగింది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో వారు పేర్కొనడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని వారు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా



అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... జాగృతి అధ్యక్షురాలు కవితక్క నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారని, వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కవితక్క నాయకత్వంలో వారు ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవితక్కకి నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
4 అక్టోబర్ 2025

# ప్రజలతో మమేకమైన నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

- నల్లగొండ రాజకీయాలపై ఆయనది చెరగని ముద్ర
- - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- దామోదర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు
- కుటుంబ సభ్యులకు పరామర్శ



నల్గొండ (జనంసాక్షి) : ఉమ్మడి నల్లగొండ రాజకీయాల్లో తనదేన ముద్ర వేసిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. నాలుగు దశాబ్దాలపాటు ఉమ్మడి నల్లగొండ రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రజలకు సేవ చేయడంపట్ల ఆయనకున్న నిబద్ధత, అంకితభావం స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి మరణం వారి కుటుంబానికే కాక కాంగ్రెస్ పార్టీకి సైతం తీరని లోటని అన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రార్థించారు. 'మీ వెంట మేమున్నాం.. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఎప్పటికీ ఉంటుందని రామిరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డికి ధైర్యం చెప్పారు.

# విండోస్ 10కు కాలం చెల్లినట్లే..!

- 14 నుంచి అందుబాటులోకి విండోస్ 11 వర్షన్
- కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదని హెచ్చరిక




న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (జనంసాక్షి) : కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మెక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

# పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక



ఖమ్మం (జనంసాక్షి) : పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

# దాండియా వద్ద రెండు గ్రూపుల ఘర్షణ

- పలువురు యువకులకు కత్తి గాయాలు



కామారెడ్డి, అక్టోబర్ 3 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు. సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు.

# బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

- నివాళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు



హైదరాబాద్, అక్టోబర్ 3 (జనంసాక్షి) : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణకు తిరస్కరణ

## సిట్ విచారణకు హైకోర్టు ఆదేశం

చెన్నై, అక్టోబర్ 3 (జనంసాక్షి) : తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందిన విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలని మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ ప్రారంభ దశలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయస్థానాలను రాజకీయ వేదికలుగా మార్చకూడదని హెచ్చరించింది. ప్రభుత్వాలతో పాటు ప్రజలకూ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించింది. ముఖ్యంగా ఇలాంటి పెద్ద సమావేశాలకు హాజరు కావడానికి ముందుగా ఆలోచించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. కరూర్ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, అవసరమైతే తదుపరి దశలో సరైన చర్యలు తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించింది. ఘటనపై సిట్ విచారణకు ఆదేశించింది.

# అలయ్ బలయ్‌కు ప్రముఖుల రాక

- తెలంగాణ వంటకాలతో రుచి



హైదరాబాద్, అక్టోబర్ 3(జనంసాక్షి) : హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్' ప్రారంభమైంది. ఏటా దసరా మర్నాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, భాజపా ఎంపీ లక్ష్మణ్, ప్రముఖ సినీనటులు నాగార్జున, బ్రహ్మానందం, ఎమ్మెల్యే సుజనాచౌదరి, సీపీఐ నేత నారాయణ, తెజస నేత ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, కల్వకుంట్ల కవిత తదితరులు హాజరయ్యారు. దత్తాత్రేయ వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ మొదలైంది. ఎంతో ఉత్సాహంగా సాగింది. తెలంగాణ వంటలను ఆహుతులకు రుచి చూపించారు.

# దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

- విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా



న్యూఢిల్లీ, అక్టోబర్2 (జనంసాక్షి) : ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ భారత్‌ను విమర్శించే కాంగ్రెస్ నేతను చూసి.. దేశ ప్రజలు అవమానకరంగా భావిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంచుతుంటే..దానిని ఎలా తగ్గించాలా అని రాహుల్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంట పనులు చేయడం వల్ల ప్రజలకు వారిపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. భాజపా నేత ప్రదీప్ భండారీ సైతం రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారతదేశాన్ని, దాని పురోగతిని ద్వేషించే వ్యక్తి మాత్రమే విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తాడని అన్నారు. ఇదే మనస్తత్వంతో గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పాలకులు దేశ అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం చూసి..అసూయతో రాహుల్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పటికీ భారత్‌ను వ్యతిరేకించే నేతగానే మిగిలిపోతారన్నారు. ప్రస్తుతం కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు

అమరావతి, అక్టోబర్3 (జనంసాక్షి) : ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

- భూసేకరన ద్వారా అవసరమైన భూముల సేకరణ
- అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం
- ప్రకాశం బ్యారేజీ , దివిసీమ వద్ద వీక్ బండ్స్ మరమ్మత్తులు
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




అమరావతి, అక్టోబర్ 3 (జనంసాక్షి) : రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినేట్ వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981- 1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఫ్లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురం- ఉరవకొండ వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ది చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు. సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్‌పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్‌వీయూకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. 'నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించడానికి ఎంఓయూ చేసుకున్నాం. ఏపీ ట్రాన్స్‌కో డిపార్టుమెంట్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదించామని తెలిపారు.



# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

## పండగతో భారీగా అమ్మకాలు

హైదరాబాద్, అక్టోబర్ 3 (జనంసాక్షి) : తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370